విడి పత్రిక ౧ అణా

గోలకొండపత్రిక

103225

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | నవంబరు 18 వ తేది 1935 సోమవారము | అర్ధ సం॥ చందా రూ. ౩

సంపుటము ౧౦. | త్రూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ కార్తీక బ॥ ౭ సోమవారము. హి౧౩ ౧౨౨౫౪ ఫ. | సంచిక ౫౨

ప్రజాపక్ష విద్యామహాసభవారు యీ క్రింది ప్రకటనను గావించుచున్నారు:—

౧౯౩౫ జూను నెలలో హైద్రాబాదునగరమందు మద్రాసు విశ్వవిద్యాలయముతో చేర్చబడిన కళాశాలలలోగాని, ఉస్మానియా విశ్వవిద్యాలయముతో చేర్చబడిన కళాశాలలలోగాని చేర్చుకొనబడు విద్యార్థుల సంఖ్యకు హద్దు పెట్టబడుటచే విద్యార్థులలో గొప్పకలవరము జనించెను. స్థానిక వైద్యకళాశాలయందును, ఇంజినీరింగు కళాశాలయందును, నైజాంకాలేజిలోను చేరుటకై యెంతో పైరవి చేయబడెను. తుదకెంతస్థితికి వచ్చెననగా, ప్రభాకర్ అచ్యుతీఅను హైద్రాబాదీయుడగు విద్యార్థి కళాశాలలో చేరుటకై బొంబాయికిపోయెననియు, అక్కడ అతనిచదువు సాగుటకు వలయుఖర్చులను అతని తల్లిదండ్రులు భరింపజాలరని అతనికి తెలియగనే అతడు అపోలో బందరువద్ద సముద్రములోనికి దూకి ప్రాణములు విడువదలచెననియు ఒక బొంబాయిదినపత్రికలో నొకవార్త ప్రకటించబడెను. హైద్రాబాదునగరమున చాలిన ఉన్నత విద్యాసౌకర్యములులేని కారణమున విద్యార్థులకు నగరములోని కళాశాలలలో ప్రవేశము నిరాకరించబడుటచే విద్యామహాసభయొక్క స్థాయిసంఘమువారు ఆ విద్యార్థులకు తోడ్పడుట యుక్తమనితలచి, ౨౪-౬-౩౫ నాడు ఉస్మానియా విశ్వవిద్యాలయముయొక్క ఛాన్సెలరు హిజ్ యక్సెలెన్సీ మహారాజా సర్ కిషన్ప్రసాద్ బహాదర్ గారికొక విజ్ఞప్తిని సమర్పించుకొనిరి. వైద్యకళాశాలలో మొదటిసంవత్సరపు తరగతిలో సుమారు ౧౨ మందినిమాత్రమే చేర్చుకొనుచు, అనేకులకు యితరులకు ప్రవేశము నిరాకరించుచున్నారనియు యిట్లు వైద్యకళాశాలలో కొంచెము తక్కువమంది మాత్రమే చేర్చుకొనబడుచున్నారనియు, యింజనీరింగు కళాశాలలో గూడ నిట్లే జరుగుచున్నదనియు ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు తెలియజేయబడెను. అంతేగాక ఉస్మానియా విశ్వవిద్యాలయమును రెసిడెన్షియల్ యూనివర్సిటీగా (అప్పుడు విశ్వవిద్యాలయమే కళాశాల, కళాశాలయే విశ్వవిద్యాలయమునగును) మార్చుటచే, ఆ విశ్వవిద్యాలయ శిక్షణముయొక్క ఆవరణలో నుండజాలని విద్యార్థులకు సేవలకు విశ్వవిద్యాలయ విద్య నిరాకరించబడినట్లగుననియు, యీ సంస్థానమందు విద్యయింకను వ్యాపించవలసియున్న యీ సమయమున, ఉన్నతవిద్యకై అంతఅధికము ఖర్చుపెట్టుచున్నప్పుడు యీసంస్థలకల నిర్ణయము అందరికిని అందుబాటులో నుంచవలెననియుమకూడ విన్నవించబడెను. ఈ విజ్ఞప్తిల పత్రమును ఛాన్సెలరుగారికి స్థాయిసంఘముకు మున రాయబారులుగ పోయియుండినవారు శ్రీ రామచంద్రనాయక్ గారు, రాజశ్రీనివాసరావు, కొర్వ్యాణ్కర్ బారట్లాగారు, శ్రీ యస్. బద్రీయం, యమ్. ఏ. యల్యల్. బి., అడ్వొకేటుగారు, శ్రీనాథుకవాష్ట్రీ కోల్హాపూర్ బారిష్టరు, యల్. జి. గుప్త బి. ఏ., యల్. యల్. బి. గారు (కార్యదర్శి) సమర్పించిరి.

ఉన్నత విద్య—ఖాన్గీ విద్యాసంస్థలు చూచుకొనదగినదే

ప్రభుత్వమువారు మరియొక కళాశాల భరించలేరు

మెహిదియార్ జంగ్ గారి అభిప్రాయము

ప్రజాపక్ష విద్యామహాసభ స్థాయిసంఘముతో విద్యాధికారుల ఉత్తర ప్రత్యుత్తరములు

హిజ్ యక్సలెన్సీ ఛాన్సెలర్ గారు యీవిషయమును చాల సానుభూతితోవిని ఆలోచించినవారట. ఆవిషయమును సరిగా పరిష్కరించవలసినదని విశ్వవిద్యాలయమునకు ఆజ్ఞయొసగబడెను. విశ్వవిద్యాలయము యొక్క రిజిస్ట్రారుగారికిని, ప్రోవైస్ ఛాన్సెలర్ గారికిని అనేకపర్యాయము లీవిషయమై జ్ఞాపకము చేయగా, చేయగా, ౧౯౩౫ సెప్టెంబరు ౭ వ తేది నాడు జవాబుచేరను. దానిసారాంశము క్రింద తెలుపబడుచున్నది.

[౧] వైద్యకళాశాలకు ప్రత్యేకభవన మేదియు లేనందువలన మొదటి సంవత్సరపు తరగతిలో ౨౦మంది విద్యార్థులుమాత్రమే చేర్చుకొనబడిరి.

[౨] యంజినీరింగు కళాశాల విషయములో యీసంస్థాన ప్రభుత్వమునకుఅంతయెక్కువమంది యంజినీర్లు అనవసరమగుటచేతను, అక్కడివిద్య ఉర్దూభాషలో నేర్పబడుటచే అక్కడచదివినవారికి బ్రిటిషిండియాలో ఉద్యోగము చిక్కదుకనుకను, అందుచేత యీ పరిస్థితులలో నిప్పుడు యింకను యెక్కువ మందిని చేర్చుకొనుచో నిరుద్యోగము యేర్పడును కాబట్టియు—యీకళాశాలలో ౧౨ మంది విద్యార్థులుమాత్రమే చేర్చుకొనబడిరి. ప్రజలును, నగరపుకార్పొరేషను, స్థానికులైన గుత్తేదారులు యిప్పుడు ఉపయోగించుకొను యంజినీరులకంటె యెక్కువమందిని ఉపయోగించుకొనినచో, అప్పుడు యెక్కువమంది విద్యార్థుల నీకళాశాలలో చేర్చుకొనవచ్చును. మరియు సబార్డినేట్ యంజినీర్ల పనులకై ౨౫ మంది విద్యార్థులు చేర్చుకొనబడిరి. పాలిటెక్నికల్ యంజినీరింగులో ఉన్నతవిద్య నేర్పు విషయము ఆలోచనలో నున్నది.

[౩] ఉస్మానియా రెసిడెన్సీలో నిర్బంధనివాసము విషయమున, యేవిద్యార్థికిగాని, అతడు రెసిడెన్సీలో చేర నిష్టపడనందున ప్రవేశము నిరాకరించబడి యుండలేదనియు. కాని రెసిడెన్సీలో నివాసముండుటచే, నీతియు, విజ్ఞానమును యింకను యెక్కువ సంస్కారమును పొందగలరని విద్యార్థులకు నచ్చచెప్పబడెను.

నైజాంకాలేజిలో విద్యార్థుల ప్రవేశమునకు హద్దునేర్పరచిన విషయమునుగూర్చి స్థాయిసంఘపక్షమున కొందరురాయబారుల మనవినివినవలసినదని నైజాంకాలేజి పాలకవర్గాధ్యక్షుడు ప్రార్థించబడెను. ౨౦౦ మంది విద్యార్థులు చేరవలచియుండ ౯౦ మంది విద్యార్థులనే చేర్చుకొనబడునట్లు హద్దుపెట్టబడినదనియు, అదిసరిగాదనియు, యీసంస్థానములో మద్రాసువిశ్వవిద్యాలయముతో చేర్చబడినకాలేజిలూ నైజాంకాలేజి ఒకటేననియు, యితరరాష్ట్రములలో అక్కడివారికే మొదట స్థానమీయబడుచున్నదనియు, యిక్కడివారు బ్రిటిషిండియాకుపోయి చదువుకొనుటయనిన చాలవ్యయముతో కూడినదనియు, అందుచే ఉన్నతవిద్యగోరు విద్యార్థులకెక్కువలాభముకలుగునట్లు యీ నైజాంకాలేజిలోవారు చేరుటకు అవకాశముకలుగవలెననియు విజ్ఞాపనాపత్రములో సూచించబడెను. ప్రభుత్వమువారు ఉన్నతవిద్యకై ఉదారముగా వ్యయము చేయుచుండుటచే యిప్పుడు నైజాంకాలేజిలో ౩౦మంది విద్యార్థులను మాత్రమే చేర్చుకొనవలెనని హద్దుపెట్టుటయు క్రమముకాదనియు, అభిమతపక్షము ౧౨౦ వరకైనను అహద్దును యెత్తవలెననియు, అవసరమైనచో యింకను యెక్కువఖర్చును భరించి అయెక్కువమంది విద్యార్థులను చేర్చుకొనుటకు తగినయేర్పాట్లు చేయవలెననియు సూచించబడెను. నైజాంకాలేజీ పాలకవర్గముయొక్క అధ్యక్షులుమాత్రమేగాక విద్యాశాఖా మంత్రిగానుండియున్నట్టి నవాబు మెహిదీయార్ జంగు బహాదర్ గారు స్థాయిసంఘమువారికి జవాబులో అవిషయమును ముందుగా పాలకవర్గసభలో చర్చించిగాని రాయబారులతో యేవిషయమును మాట్లాడవీలులేదని తెలిపిరి. ఆటుతర్వాత నైజాంకాలేజి పాలకవర్గ కార్యదర్శిగారు క్రింది జవాబును పంపిరి.

[౧] ౩౫౦మంది విద్యార్థులు చేరుటకు దరఖాస్తుపెట్టుకొనిరి. వారిలో ఎచ్. యస్. యల్. సి. పరీక్షలో కడతేరినవారు ౨౫౦ మంది. ౧౦౦మందిని మాత్రమే చేర్చుకొనవలసి యుండుటచే అందులో చేర్చుకొనవలసినవారనిపరులను చూచి యేరుకొనుట అవసరమైయుండెను.

(౨) విశేషముల అర్హతాకారణము ఎచ్. యస్. యల్. సి. పరీక్షలో సఫలురులగువారందరును కళాశాలలో చేరుటకు అర్హులు అని భ్రాంతిపడుటలేదు. మద్రాసు, బొంబాయిరాజధానులలోకూడ యెంతో జాగ్రత్తగా పరిశీలించి యేరుకొనబడిన విద్యార్థులమాత్రమే కళాశాలలో చేర్చుకొనబడుచుందురు, హైద్రాబాదును బొంబాయితోగాని, మద్రాసుతోగాని పోల్చిచూచినచో, హైద్రాబాదుయొక్క అంకెలు తక్కినవాటికంటె తీసిపోవునవి కావని స్పష్టముకాగలదు. ఇది పాలకవర్గమువారి అభిప్రాయము.

(౩) పాలకవర్గమువారి అభిప్రాయములో హైద్రాబాదు బ్రిటిషిండియా స్థితికివచ్చినది. ఈస్థితిలో కళాశాలలలో చేరదగిన మెట్రిక్యులేట్ల సంఖ్య కళాశాలలలో స్థానములసంఖ్య మించినది. అందరికంటె హీనమైనతరగతిలో కడతేరిన విద్యార్థులను గుంపులుగుంపులుగా కళాశాలలోనికి రానిచ్చినచో పరీక్షలలో తప్పిపోవువారి సంఖ్య యెక్కువగును; తక్కువ అర్హతగల గ్రాజుయేట్లు తయారై పరిశ్రమలలో చేరజాలక నిరుద్యోగులై కొట్టుకొనవలసివచ్చును.

(౪) నైజాంకాలేజి విశ్వవిద్యాలయ పరీక్షలందు ఆట్టె పేరుసపొందుటకు అందులి తరగతులలో విద్యార్థులసంఖ్య అంతయెక్కువగ గాని అంత తక్కువగ గాని లేక ఒకపరిమితిలో నుండుటయు, విద్యార్థులను చేర్చుకొను నప్పుడు వారి అర్హతను సరిగా పరిశీలించుకొనిన పూదట నే చేర్చుకొనుటయు కారణములని పాలకవర్గమువారు తలచుచున్నారు. ఇప్పుడు సాధించుచున్న అర్హతకంటె తక్కువ అర్హతగల విద్యార్థులనుకూడ చేర్చుకొన మొదలుపెట్టినచో, అందుకై భరించవలసియుండుట యెక్కువఖర్చును అర్థికస్థితితోనైనను, విద్యావ్యవస్థితోనైనను చేయదగినఖర్చు అని సమర్థించవీలులేదు. ఈ ప్రపంచమందెక్కడగాని విశ్వవిద్యాలయములకు యెంతమందినంటె అంతమందిని, పరిశీలనలేకుండ చేర్చుకొనుటలేదు.

ఈజవాబును స్థాయిసంఘమునకు పంపుచు, యీజవాబుచూచిన తర్వాత రాయబారము అనవసరమనియు, ఒకవేళ అవసరమని తలచబడినచో ఆవిషయమై యేర్పాటుచేసికొనవచ్చుననియు తెలిపిరి. దీనితర్వాత ఒకఅనుబంధవార్తాలము వచ్చెను. నైజాంకాలేజి పాలకవర్గ కార్యదర్శియొక్క జాబులోనున్న అనేకములగు అంగములను యెత్తి మాపుస్తకముతోకూడ యీఅనుబంధ వాజ్మ్యాలమును స్థాయిసంఘమువారు ప్రభుత్వమువారి యెదుటపెట్టబడుచిరి. కళాశాలలోని మొదటితరగతికి ౧౦౦ మంది విద్యార్థులనుమాత్రమే చేర్చుకొను అభిప్రాయమునే మొదటనుండికొన వలసియున్నదనియు. నైజాంకాలేజివంటి కాలేజియింకొకటి లేనందున నిదియెంతయు అవసరమనియు స్థాయిసంఘమువారు చెప్పిరి.

౯ వ పేజి చూడుడు

ఉదయపురము రసపుత్రుల రాజధాని—అచటికి కొంచెము దూరమున నొక చిన్నపల్లె. ఆగ్రామ సమీపమం దొక సరస్సు, నిర్మల జలము వివిధజల విహంగముల కాకరము. మృగయూథ మచ్చటికి వచ్చి స్వేచ్ఛగా విహరింతురు. గ్రామమున పచ్చికబీళ్ళు తాళవనమున్నది. అచట బైరాగి పర్ణశాలయు, దానిచెంత నొక శిథిల మందిరము. పల్లెవాసులు భూతగృహమని దిగులొంది రాత్రులందు వెళ్లరు.

బైరాగినామము సదానందయోగి, అశీతివర్షముల ముదుసలి—వంగి పోయిన నడుము. నీతాతపములకోర్చి కౌపీనధారియై సర్వాంగములందు భస్మలేపన మొనర్చి యామములకొలది సర్వేశ్వరధ్యాన సమాధి నుండువాడు. అయాచితుడైన కతన పల్లెయందలి వారతని కాహారాదుల నొసగి సగౌరవముగా చూచెదరు. తత్పరిసర గ్రామవాసులచటికి కేగుదెంచి తమతమ యభీష్టముల దెల్పి వారిని భగవంతుని పై విశ్వాసముంచుటకు ప్రోత్సహించును. ధన మొసగిన ప్రతిగ్రహింపడు భోజన పదార్థముల మాత్రము కడుపుపోషణకై స్వీకరించును. ఎవ్వరైన శిథిల మందిరపు గాథ నడిగినవారికి సమాధాన మొసగక దానితో బనేమియున్నది! భూతముల గణించి ప్రశ్నించిన చిఱునగు నందరించు మౌనమూనును.

ఒకానొకసమయమున బృందావనపల్లె కాపురస్థులగు కమలాకర సుధాకరులను రసపుత్రయువకు లాయోగికడ కేగిరి. ఫలముల్ల పుష్పాహారము ల నర్పించిరి. అంతలోనే సరోవర ప్రాంతముల వాతావరణము మారెను. కొంతసేపటికి మేఘావృతమై ఆకస్మికముగ భూమండలమందు మేఘావృతమై ధారాపాత వృష్టిగల్గినది. యువకద్వయ మొకరశాల పాదపచ్ఛాయ నాశ్రయించిరి. వస్త్రములన్నియు వర్షముచే నార్ద్రము లైనవి. వరదహెచ్చినది. వేలయందలి యాత్మస్వశ్యము శీతబాధితులైనను యువకుల నాసరోవరము దరిజేర్చినది. అరగంటకాలమచట ద్రిమ్మరితమ గ్రామము జేర సంకల్పించిరి. భానుడస్తగిరిజేరెను. క్రమముగా సంజచీకటులు నలుగెలంకుల విస్తృతములైనవి.

యోగిపర్ణశాల నాశ్రయించిన రసపుత్ర యువకులుసమీపించి నంతకుపూర్వమే జడివాన వారి యోగిరము నాపల్లెనుండి తెప్పించియుంచినాడు గాన వారికిదినుటకు సెలవొసగి వారి తడిసిన యుడుపుల నాగుడిశప్రక్క—పారవైచి తన కంబళిని వారికి గప్పుకొననొసగి యగ్నిధూనియందు రగుల్కొల్పి యువకులా ధూని చెంత జలిబాధన పనయించుచుండ సదానందుడు భక్తితో భగవద్ధ్యాన మొనర్చి యువకుల సంబోధించి "బాలకులారా, మీధనము అధికారము చంచలము. అశాశ్వతము మానవుని మృత్యువు సదా కాచుకొనియున్నది. కాన దేహ మస్థిరమని నమ్మి తను ప్రస్నంబిలోనే సత్కార్యాచరణవిధి నిర్వహించి దేవునియందు భక్తికృతజ్ఞతగల్గి చరింపవలెను. అపరమేశ్వరుడు మీయందధికారానురాగియైయుండును. ద్వేషము ఈర్ష్య అసూయలకుతావీయకుము. మానవులయందు నీచ-పూజములెన్నకుము సర్వసమదృష్టిగల్గి ఐకమత్యముతో నుండి ప్రజయున్నంపుడు దేవుడొకడని భావించి స్వార్థపరతలేక స్వార్థత్యాగులై భూతదయగల్గి మెలగుడు దేవునికి కృతజ్ఞులుగ నుండుడు. ఏ స్వార్థమొసగెడు మదమున నతని నెప్పటికిని విస్మరించకుడు"ని పెక్కుహితముల వవరళముగా బోధించి యప్పటికే రాత్రి హెచ్చినకారణమున నందరు సుఖనిద్ర జెందిరి.

అరుణోదయాత్పూర్వమే సదానందయోగి సమీపమున ప్రవహించు నదీతటమున కేగి కాల్యకరణీయముల నిర్వర్తించి సుస్నాతుడై దైవప్రార్థన మొనరించి శుద్ధజలము కమండలువున గొని తెచ్చి శిథిల మందిర గవాక్షములపై జలుకుచుండెను. అలసినవారగుటచే యువకులిరువురు ప్రభాత బాలభానుకిరణజాలములా కుటీరరంధ్రముల ప్రసరింప మేల్కాంచి బుషినిగాంచి పర్ణశాలవెలవడి యాతని బాంచి జీర్ణమందిర వృత్తాంతము నడుగ, నాతడు బాలురను శిరము గ్రోలనొసగి వారిముఖప్రసన్నతను గాంచి కృష్ణ త్రాణ, బుషి నేత్రముల నీరునిండ మొనప్పటిమనసగిన తెల్పెదను, శిథిలమందిర గాథనే

మాచిన్నకథ

భయంకర ప్రతీకారము

కరుపుపెట్టిరి. అంత నాయోగికథ నారంభించెను. యువకు లత్యంతశ్రద్ధ నాలకించిరి.

(౨)

"ఈ ప్రదేశము నందరకాలా మునపు పూర్వమొక రమణీయ మందిరముండెను. శ్యామసింహుడు, అతని పత్ని యగు పద్మిని, ప్రేమసింహుడను పుత్రునితో గాపురముండిరి ఇందూరుసంస్థానమున సైనికోద్యోగియై యుండి ప్రస్తుతము శ్యామసింహుడు పకార వేతనము గైకొనెను, ఈ ద్యోగము లేక నతడు దయపురసంస్థానము నలుదు గుమాస్తాపనికి పనిచేసెను ప్రస్తుత మీగృహమున కష్టమానముగాక పూర్వమేవచ్చి ఉదయమునవచ్చె తనవిధి నెరవేర్చుటకేగును. ప్రప్రథమున నేనిచటికేతెంచి పర్ణకుటీగృహమున్ను నన్నాదరించి నాకీపర్ణశాలనిర్మించి యిందుండుమని కోరెను శ్యామసింహుడు దయాళుడు, సజ్జనుడు, ప్రతివిషయమున నన్నభిప్రాయమడిగి పనిచేయును. ఒకనాడతడు విచారపూరితుడైనట్లు నాకగపడెను. మిత్రమా! విచారమునకు కారణమడుగవచ్చునాయని నేనంటిని. అతడు నేలనో కార్యావసరమున గ్రామాంతరమేగ వలసివచ్చినది. ప్రాణములతోవచ్చిన మంచిదే కాలవశమున నేదేనితటస్థించిన ప్రేమునిపై నిరుణంగ్లి యుండ ప్రార్థనయొసను నేనునీవెచటికే గెదవు! క్షేమమేకదా! నాను గెల్చునియాంతరంగికమేమి, యంటిని అతడు ఆర్యా, మన్నింపుము ప్రస్తుతమా యంశము దెల్పజాలను. మరొక సందర్భమున "మనవిజేసికొందును" అనెను రెండవదినమతడెచటికో వెళ్లెను. ఆ నెలలుగ

గ్రామునుండి ప్రేమసింహుని సమాచారము లేమి: చిట్టచివరకొకనాడు వార్తాహరుడొక లేఖనామే కేరవచ్చినాడు ఆలేఖ ప్రేమునిదికాదని ప్రేమునప్పటికే మృతినందెనని భయంకరహృదయవిదారకవార్త నాతడెరిగించెను. హాయనినిశ్చేష్టితయై కొంతవడికి తెప్పరిలి, ఏపాలవానికి మరణకారణముడుగ నాలేఖజదివెను. పద్మిని, పిత్రర్థను నేనేహత మొనర్చితిని. నన్నువిరాజు గరు నీప్రేమసింహుని నైతమిపుడు చంపినవాడనేనే. నీభర్తయిందూరు సంస్థానమందున్నపుడు నాజనకుడచట నేలకొనియుండెను. ఉభయులత్యంతమైత్రితోనుండి యేదోకారణమున వారికి వినస్పర్ధగలిగి నాతండ్రినొకనాడు కత్తిలో గాయమొనరించెను ఆ బాధతో డనే నాతండ్రికి మరణమాసన్నమైనది నాతల్లితో ప్రమాణముదీసికొన్న విషయమేమను నేనుపెద్దవాడనైన పిమ్మటనీభర్తనుజంపుటకు బురికొల్పి ప్రోత్సహించి ప్రతీకారమొనర్చుటచే నేనుపెద్దవాడనైన తర్వాత శ్యామసింహునికొలువు వెదకికని కొని యుద్యోగమునుండి విరమించి గృహాభిముఖుడై నటు తెలిసికొంటిని. అటుపిమ్మట నాతడు కార్యాంతరమున నిందూరునకేతెంచినపుడు నాజనని పితృహంతకునిజూపి హత్యగావింప ప్రోత్సహించినది. నేనేసందర్భమునజూచిన నవకాశము జిక్కలేదు నా ప్రతీకార సన్నాహము నేవిధముగా దెలిసికొనెనో నీభర్త ఆటనుండి పలాయనసూత్రముపలంబించెను అదృష్టవశమున నొకనాడుదయమున నాశ్యామసింహుని కనిపెట్టి తుపాకితో గాల్చి

ఎం. ఎస్. వీరయ్యగారు

[అనువాదకులు]

డచినవి. అటుపిమ్మట ప్రవేశించిన సంగపువెలసి క్షేమమరయుటకేగితిని. మొదటికంటె రెట్టింపుచింత నతనివావరించునటుల గ్రహించి కారణమడిగితిని. సరియైనసమాధానము చెప్పజాలక నాకుటీరమును జేరితిని, నాడు సంధ్యాసమయమున వాడుకప్రకారమతడురాలేదు. మఱునాడుదయము తుపాకి పేల్చిన సవ్వడివెంటనే హాహాకారమువినిని నేనుపరుగిడితిని. అచటిదృశ్యమతి భయానకము. శ్యామసింహుపతని గృహద్వారమున పడియుండెను. వక్షమును జీల్చిగుండు పోయినది. రక్తము చిమ్మనగ్రోవినుండి రంగుచెదిరినట్లు స్రవించుచున్నది. చుట్టుపట్టజనులేతెంచిరి. హంతకుని కైవెదకరి వానిజాడ లభింపలేదు. ఈహత్యకు కారణముదెలియదు.

(౩)

కాలము తీవ్రగమనముగలది. శ్యామసింహుని హత్యజరిగియప్పుడే ౨౦ సంవత్సరములైనవి. ప్రేమసింహుడుపంచవింశవర్షముల సుకుమారయువకుడు. భర్తగతించినతర్వాత పద్మిని మొక్కటో తనపుత్రుని పెంచినది. తనయింట మృగయార్థమరుగుదెంచెడి వేటకాండ్రను నిలుపుకొని వారొసగిన తృణకణములతో జీవితము. ప్రేమసింహుడు స్వశక్తిపై నాధారపడు దశగల్గినది. తానుతల్లితో సెలవుగైకొని యిందూరుసంస్థానమున కరుగుదలపునన్ను వచ్చించెను శూరకులోచితమగు కృపాణము నడుమునవ్రేలాడభుజమున భుశుండి (తుపాకి) నుంచుకొంమూర్తీభవించిన వీరరసాధి దేవత నాగనుల పండువగ సందర్శించిఆలింగన మొనర్చి దీవనలొసనిగి పంపితిని దైవానుగ్రహమున నతడిందూరు సంస్థానసైనికోద్యోగమున జేరి నెలనెలజీతమునుండి మాతృదేవికి కొంతధనమంపుటయేగాక సమముజెల్పు పత్రముపంపును ఈవిధముగా సుఖజీవనము గడుచుచుండెను, ఫాల్గుణ్యకాలము ప్రాప్తించినది. నదీనదములు ప్రవహించినవి మార్గములు దుర్గమములైనవి ఏళ్లకొమాసన్యయ

ని. వెంటనే గృహోన్ముఖుడనై యిందూరునందుద్యోగమున ప్రవేశించితిని. కొన్నాళ్లకు నీ ప్రేమసింహు డేతెంచి నాకరిలో జేరెను. అతని పోలికవలన మాటల మూలమున శత్రుపుత్రుడని గ్రహించితిని. అతనితో నెయ్యముగలిపి మాగృహమున విడిదిగానుంచి సందర్భము ననుసరించి తుదముట్టించితిని. ఇది ద్వితీయ ప్రతీకారము. నీ తనయుడు మరణించి యొక నెల గడచినది. నేను మరణశయ్యపైనుండియే లేఖ వ్రాసితిని. నిశ్చింతగా నుసువుల బాయుచున్నాడ. నాపిమ్మట వంశోద్ధారకులెవ్వరు తనయులుగలరు. మత్పితృహంతకుని నామము వంశము నిర్మూలమైనదను తుష్టిగల్గి చనిపోయెదను.

ఇట్లు దిలీపసింహుడు ఈలేఖచదువుగించి వార్తాహరుడరిగెను. పద్మిని తనగృహ బహిర్ద్వారమున మౌనముద్రవహించి కూర్చుండెను. జనులామె పుత్రశోకమున పరామర్శింపవచ్చిరి. కాని యాపద్మిని కనుగొలకులనుండి యశ్రుబిందువైన రాలేదు. ఆమెపు వృద్ధాప్యదశ. పలితకేశిని ముడతలుగల ముఖము వంగిపోయిన నడుముతో పుత్రుని యపుడపుడుతలచి మరపిల్లును. నా ప్రేమసింహుని శవమైనచూపుడని బాటసారులనడిగి దుఃఖించును.

(౪)

ఒకనాడు నల్వురుయువకు లాప్రదేశమునకు వేటకై వచ్చిరి. వారు ఆకారరూపము లందు పంచమన్మథులు ఆగ్రామాధికారి వారి నివాసమునకు దీనరాలైన పద్మినీ నికేతనమే చూపెను, వారితోబాటు యుదయపుర రాజభటుడు యువకులకు తగిన వ్యవస్థగావించుటకుండెను. వారిము గినములా యిచటనుండిరి వారా పద్మినిని అమ్మాయని సంబోధింతురు. వారి పాకసహాయమునకామె తోడ్పడును. ప్రసంగవశమున నాపద్మినికి ఆతని కాపురమిందూరనియు విదితమైనది నాడురేయి భోజనానంతర మారోపు త్రికులు వర్ణించు ద్వాదశవయస్కమైనట్టి యు నాయమ్మ దయతో మాటాడినది. వా

రొక్క యవ్యాఖ్యానురాగముపట్ల మాదడు జ్యేష్ఠుడిట్లనియె నాతల్లీ మాకేజియు స్వస్థలేదు: నీకరుణవలన వారము దినములనుండి యంట కాలక్షేప మొనరించితిమి, ఇందు మి త్వరలోనే వెళ్లవలెను - మాతల్లి మారాజేలయుండును"

పద్మిని —మీతండ్రిపేరేమి అతని దేశమెయ్యది

జ్యేష్ఠుడు —మా తండ్రి దిలీపసింహుడు అతడు గతించినాడు నిన్నొకవిషయ మడుగదలచితిని ఇచట శ్యామసింహుడు ప్రేమసింహులనువారుండిరా

పద్మిని:—ఔను వారీ గ్రామమందేయుండిరి. వారుభయుల శత్రువులెవరో ఖతమార్చిరి, చాలాకాలమైనదీ సమాచారము. ఎందుకొరకు మీరీవిషయము ప్రశ్నించితిరి.

జ్యేష్ఠుడు:-పాప మా శ్యామసింహుని భార్య యిగపడిన కొంతధర్మ మొసగవలెనని తలంపు ఆమెజాడ తెల్పుము.

అంత నాపద్మిని యేమో నాకావిషయము తెల్యదనుచు తనగదిని ప్రవేశించి శయ్యజేరినది. రసపుత్రయువకులు మృగయార్థమరిగిన బడలికచే సుఖనిద్ర జెందిరి పద్మినికి హృదయశల్యముగా నీవార్త ప్రతీకారాగ్నిని రగుల్కొల్పినది. పతిపుత్ర హంతకుని తనయులనొక్కసారి మట్టుపెట్టుట కుపాయమన్వేషింపుచు శీతాకాలముగుటచే జనులు వంటకొఱకు సంగ్రహించిన గడ్డిగాదము రాత్రి చేరవేసినది. ఉదయము రసపుత్రయువకులా గడ్డిమోపులగాంచి తమకు శయ్యకపృదువుగా నుండుటకు మాతృప్రేమతో దెచ్చినదనుకొనిరేకాని దీని మూలమున మృత్యువు తమకుపటస్థించునకొనరైరి.

(౫)

సూర్యుడపరగిరి జేరెను. సంధ్యాతిమిరములు వ్యాపించలగ్రమ్మినవి. రసపుత్రయువకులు మృత్యుముఖగహ్వరమునజేరి నట్లాపద్మినీ గృహముజేరి భోజనముగావించి నిద్రించిరి. పద్మినిక నాడు నిద్రరాలేదు. మరికొన్ని గడ్డిమోపులను సంగ్రహించి యర్ధరాత్రవేళ నాయువకని తీవ్రముగా వీచునపుడు నిప్పంటించిన దా క్రూరరాక్షసస్వరూపిణియగు నాపద్మిని. అగ్నిజ్వాల లతితీక్ష్ణముగా ప్రసరించెను. అగ్నివేడిమి కాయువకులు జాగ్రదవస్థ నందిరి, ద్వారములు బంధింపబడినవి గృహము నలుదైపుల నాక్రమించుడు తన నెచ్చెలి సహాయమున కీలికామాలికలతో భయంకరుడై చూపట్టెను. కిచ్చుదానివలె గృహముచుట్టు ద్రిమ్మరుచు సంతోషము ప్రకటించిన దాపద్మిని. పాపమా బీదరాలి గృహము గాలుచున్నదని జనులు గందోపతండములుగా సాయపడుట కేతెంచిరి. పద్మిని లక్షణముగాంచి జను లాశ్చర్యచకితులైరి. నిస్సహాయులై నిరాధారులై రక్షింపుడోయమ్మ రక్షింపుడను దీనాలాపము లాగదులనుండి రసపుత్ర యౌవ్వనుల గావించిరి. అగ్ని దుర్నిరీక్ష్యమైనందున వారిని రక్షింపనెవరికిని సాహసములేకుండెను. అగ్నిజ్వాలల కాహుతి రెంతటి క్రూరము! దారుణము! అహా! వారి యసువులనీడ్చె నీ పద్మిని ఆమె ప్రతీకారము సఫలమైనది. మఱునాడు గ్రామాధికారి ప్రవేశించి వృద్ధురాలగునామెను గృహదహన కారణమడుగ "నొక యుత్తర మాతనికజూపి నా భర్తను తనయునిదునిమిన హంతకునిపుత్రులనే ప్రతీకారమునకై గృహదహన మొనర్చితి"నెను. గ్రామాధికారి ఎంత దౌర్జన్యమొనరించిరి యని నాపద్మిని నుదయపుర రాజధానికి గొనిపోగావించెను. ఆ రాజాపద్మినికి యురిశిక్ష విధించెను. ఈవిధముగా నీ విషాదాంతగాథ సమాప్తియైనదని యోగి విరమించెను.

నీతి:—సుధాకరకమలాకరులారా! మా పురుషులహీనతి హృదయ దౌర్బల్యతకిది నిదర్శనము పద్మిని తన పశుచర్యబోలిన మనోభావముతో క్రూరకార్య మొనరించినది. అట్లుగాక వారిబాలుర ప్రేమతో సంభాషించుచ తనసంగతి దెవ్వని వారామెను ప్రేమస్వరూపిణిగానెన్నుకొనరా! ఇప్పుడు పద్మిని క్రూరరాక్షసి యైనది. భగవంతుడు క్రూరత్వమును మెచ్చడు. దయయేమోక్షమునకు నిచ్చెనని కథను ముగించెను. తెల్పి సదానందయోగి కి న నాశీర్వదించెను. వారు నిర్భయులై గృహములకు సాగిరి.



న్యాయమూర్తి వేంకట లక్ష్మా రెడ్డి బ్యారిస్టరెట్లా గారికి జయప్రదమైన అట్ హోం

ఇటీవల మ. ఘ. వ. నిజాము ప్రభువవారిచేత ఘనత్వమహారాజా, హైకోర్టు న్యాయమూర్తి యుద్యోగముపైన ప్రతిష్ఠింపబడిన శ్రీయుత వేంకట లక్ష్మణరెడ్డి బారిస్టరెట్లా గారిని గౌరవించుటకు, హైదరాబాదులోని ఆంధ్రజన సంఘము పక్షమున, రాజా ప్రతాపగిర్జీ గోస్వామిగారి తోటలో, ౧౧వ౹౧౦౹౩౫ వాడు సాయంకాలము ౫ గంటలవేళ గొప్ప విందు ఏర్పాటు చేయబడెను.

ఈవిందును ఏర్పాటు చేసినవారును, దాని కొరకు పలువిధ ద్రవ్యము ఆర్జించినవారును, ద్రవ్యము యిచ్చినవారును, కార్యనిర్వహణమున పాల్గొనినవారును, వీరందరును ఆంధ్రులే యగుట గొప్ప విశేషము. న్యాయమూర్తి గారు హైదరాబాదులోని అన్ని సమాజముల వారికిని, వివిధశాఖలవారికిని ఇష్టులును, వారివలన గౌరవింపబడువారును అయినను ఈ విందునందు ఆంధ్రజన సంఘమువారు ఆంధ్రేతరులను సహాయము కొరకుపోవుట సముచితముగా నే యున్నది. నిజామురాష్ట్రములో ఆంధ్రుల సంఖ్య దాదాపు సగము [౭౦ లక్షలు] ఉండుటయు, దేశమునందు సగముభాగము వైశాల్యము ఆంధ్రులచే యేలబడుచుండుటయు గర్వించదగిన పూర్వవైభవమునను, మనోహరమగు సాహిత్యమునను, ఆకర్షకమగు కళావిజ్ఞానమునను, మేధాసంపదను వారసులగు ఆంధ్రులు. ఆంధ్రులగు వేంకట లక్ష్మారెడ్డిగారిని తాము ప్రత్యేకముగా సత్కరించిన గౌరవమును పొందగోరి, బుద్ధిపూర్వకముగానే యిట్లు చేసిరి.

సాయంత్రము అయిదుగంటలకు పూర్వమే పచ్చాహములు పూర్తియైనవి. విద్యుద్దీపముల తోరణములను, సుమనగానందు వృక్షముల లో మనోహరదృశ్యము నొసగు విశేషమున కూర్పబడిన విడిదిపకలును, తెలిపాలంకరణములను దివ్యముగ నమర్పబడి యుండెను. మంత్రసత్తములనుండియూ ... ప్రధాన ... అలంకారము చేయుచున్న ... ఆంధ్రసోదరులవరకు ... ఆహ్వానింపబడి యుండి నందున అతిథులసంఖ్య అమితముగ ... ను. విందులో పాల్గొనినవారిలో, మహామహులు గొప్పప్రభుత్వాధికారులును, విఖ్యాత న్యాయవాదులును, వర్తకశ్రేష్ఠులను ... దేశపాంథ్యాలును మాత్రమేగాక ఆంధ్ర పరిషత్పోషకులగు శ్రీ ... గారు [గోలకొండసంస్థానాధీశ్వరులు], శ్రీశ్రీ పాపన్నపేట మహారాణీగారును మొదలగు ప్రముఖులును దయచేసి యుండిరి. సికింద్రాబాదు ముఖ్యప్రముఖులు పలువురు. శ్రీ రావుబహద్దరు వల్లూరి వేంకటకృష్ణయ్య ప్రభృతులు విందు నందూరమునకు చేసివచ్చి పాల్గొనియుండిరి. హైకోర్టుయొక్క ప్రధాన న్యాయాధిపతియు, తదితర న్యాయాధిపతులును అందరును వచ్చియుండిరి. పూర్ణబజారు, ఆబ్కారీ, అదాలతు, పోలీసు మున్నగు వివిధ శాఖల యొక్క నాజిములు గొప్ప అధికారులు వచ్చి విందులో పాల్గొనుట యొకవిశేషము. అట్టి యధికారుల పేర్కొనుట గ్రంథవిస్తరమగునని వదలివేయు చు, అతిథుల గౌరవమాహాత్మ్యమును బట్టి యేమి, సంఖ్యనుబట్టియేమి, ఏర్పాటుల వైపుణ్యమును బట్టియేమి యిదిచాల ఘనప్రదమగు విందని గొప్పవారందరు మెచ్చుకొనిరి. నైజాం కాలేజి, ఉస్మానియా కాలేజీల ప్రొఫెసర్లు కూడ వచ్చియుండిరి. శాకాహారులకొకటియును, తదితరుల కొకటియును విందు యేర్పాటు చేయబడెను. అక్కడక్కడ చిన్న మేజాలను వేసి, దానిపై సవరవస్త్రాచ్ఛాదనవేసి, దానిపై శాకాహారులకు లేనివమిఠాయి, ఫలములు వగైరాలును, తదితరులకు వారికి తగిన పదార్థములును ఉంచబడెను. ఒక్కొక్క మేజా చుట్టును నలుగురైదుగురికి కుర్చీలు వేయబడియుండెను. గొప్పగొప్ప అధికారులకు సోఫాలు యేర్పాటు చేయబడినవి. అయిదుగంటలకు చాలమందివిచ్చేసి యిష్టగోష్ఠి సల్లాపములతో మేజాలపై నుంచబడిన పదార్థముల నారగించసాగిరి. ఇంతలో అక్కడ రేడియోయేర్పాటు కూడ చేయబడెను. కొంతసేపు గ్రామఫోను ప్లేట్ల సంగీతము వినిపించబడినతర్వాత, కొలంబియా ప్రోగ్రాము అతిమనోహరముగ సభ్యుల నానందపరచెను.

అతిథులకందరకిని ద్వారమువద్ద శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డి: మందుముల రామచంద్రరావుగారును, మరికొందరును, స్వాగత మొసగుచుండ, లోపల ప్రవేశించిన గొప్ప అధికారులను శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారును, బూర్గుల రామకిషనరావుగారును సుఖాసీనుల జేయుచుండిరి. ౫ గం॥ల వేళ లక్ష్మణరెడ్డిగారి కంకెమ్మటనో విందుండుట చే వారు ౫-౪౫గం॥లకు విచ్చేసిరి. శ్రీవారిని ఆంధ్రజనసంఘ పక్షమున హైకోర్టు ప్రధానన్యాయమూర్తులగు నవాబు మీరాకారాయాంగు గారు పుష్పహారములతో సత్కరించిరి. న్యాయమూర్తి లక్ష్మణరెడ్డిగారందరకు హృదయపూర్వక కృతజ్ఞత తెలిపిరి.

విందారగింపుట పూర్తియైనతోడనే అందరును చుట్టుపట్టులతిరిగి అలంకారవైభవములను చూచి సంతసించిపోయిరి. పోవునప్పుడు ద్వారమువద్ద ప్రతిఅతిథియు పూలచెండ్లతోను, తాంబూలముతోను సత్కరించబడెను. అతిథి సత్కారము ౭-౧౫ గం॥ల ప్రాంతమున ముగిసిన తర్వాత యేర్పాటు చేసినవారికిని, రక్షక భటులకు, వాలంటీర్లకును ఉపాహారములు తృప్తిగా నొసగబడినవి. రెడ్డిహాస్టలు బాలురు వాలంటీర్లుగ చాల ప్రశంసనీయమైన పనిచేసిరి. శ్రీయుత ప్రతాపరెడ్డిగారు సరిగా సర్వే చేయబడునట్లు చూచుచుండిరి.

సహారా ఎక్స్ట్రా

SAHARA TRADE MARK GUARANTEED BLADE

శుభ్రమైన నున్నని క్షౌరముల కొరకు సహారా ఎక్స్ట్రా బ్లేడును వాడుడు.

5 గల బ్లేడ్లు పాకెట్ వె4 అణాలు

పోస్టుబాక్సు నెం. 154. బొంబాయి.

సీతారాం ప్రైవేట్ యిన్స్టిట్యూట్

6613. వెంకటేశ్వర గుడివీధి, సికింద్రాబాదు

మెట్రిక్యులేషను స్కూళ్లు, ఇంగ్లీషు, అరవము, తెనుగు, ఉర్దూ మొదలగు భాషలు నవీన శాస్త్ర పద్ధతులలో త్వరగా నేర్పబడును. ఫీజులు స్వల్పము. అభివృద్ధి నిశ్చయము. బీదల మచితము.

మలకపేట భజనసమాజము

ఆరవ వార్షికోత్సవము

హైదరాబాదు మలకపేట ప్రాంతమున నగరి శ్రోత్రియుండ్లలో నెలకొల్పబడిన భజనసమాజపు ఆరవ వార్షికోత్సవము 1935 నవంబరు 10-11-12 [ఆది, సోమ, మంగళ] తారీఖుల యందు మిగుల వైభవముగను జయప్రదముగను జరిగెను. ఈ యుత్సవమునకై బజారు పొడుగునను పనిచేయబడి పతాకాదికములతోను, ధర్మ విగ్రహములతోను అలంకరించబడినది. వందలకొలది పురుషులు, స్త్రీలు, బాలురు, బాలికలు గుమిగూడి మహోత్సాహమును గనబరిచిరి.

10 నవంబరు ఆది

ఈనాడు రాత్రి 9 గంటలకు హరికథా కాలక్షేపముతో ఉత్సవము ప్రారంభమయ్యెను. మహారాజశ్రీ బ్రహ్మశ్రీ చిట్టా పురుషోత్తం పంతులుగారు శ్రీ పాండురంగ విఠలుని భక్తశిఖామణియగు జనాబాయి చారిత్రమును మనోరంజకముగా గానము చేసిరి. కథకులయిన పురుషోత్తం గారు ఒంటరిమహాకవ్యులు కథకరత్న, భక్తాగ్రేసర, గానవిశారద బిరుదాంకితులు, భక్తప్రపత్తిమే పనిగా పెట్టుకొని సంచరించుచుండువారు ఉపాధ్యాయులు. శ్రావ్యముగా హరికథా కాలక్షేపము చేసి సమాజము వారి ... పాత్రులయిరి.

11 నవంబరు సోమ

నేడు ఉదయము 8 గంటలనుండి 10 గంటలవరకు శ్రీయుత త్రోవ్వడి తిప్పయ్య పంతులు గారి గృహమున భజన గావింపబడెను. శ్రీయుతులు పురుషోత్తముగారును, విశ్వనాథశాస్త్రి గారులు భజనయందు పాల్గొని రాగసముల తెన్నగయుల గావించిరి.

తిరిగి మధ్యాహ్నము 3 గంటలకు సభ సమావేశమయ్యెను. శ్రీయుత చిట్టా పురుషోత్తంగారు భక్తిమార్గమునుగూర్చి ఒక గంటకాలము వక్కాణించి ఉపన్యాసము గావించిరి.

పిమ్మట సమాజముయొక్క క్రొత్త యెన్నికలు జరుపబడెను. శ్రీయుత ఆదిరాజ వీరభద్రరావుగారు సభాధ్యక్షత వహించిరి. నూతనసంవత్సరమునకు ఈ క్రిందవిధముగా కార్యనిర్వాహక సభాసదులు ఎన్నుకొనబడిరి:—

అధ్యక్షులు:— శ్రీయుత త్రోవ్వడి తిప్పయ్యపంతులు గారు

కార్యదర్శులు: శ్రీయుత శ్రీహరిరావుగారు

„ అంకోల పాండురంగమూర్తి గారు

సభ్యులు:— శ్రీ చెన్నాప్రగడ రామచంద్రరావుగారు, బి. ఏ. బి. టి.

శ్రీ సిరాల వేంకటకృష్ణపంతులు గారు బి. ఏ. ఓ. ఎల్,

తమపక్షి వచ్చినవారందరికిని విందుపొదవు బడెను. ... నవన

నేటిరాత్రి 9 గంటలనుండి బ్రహ్మశ్రీ ... దూరి విశ్వనాథశాస్త్రిగారు "రామదాసు ఇంద్ర" త్రము హరికథా కాలక్షేపము గావించిరి. ఈశాస్త్రిగారు సంగీత సాహిత్యములందు మంచి ప్రావీణ్యము గలవారు. కథామధ్యమున దేశభాగముల పాడి శ్రోతల నానందవార్ధిని నోలలాడించిరి. రాత్రి 12 గంటలకు కథ సమాప్తమయ్యెను. హరికథకులు శాలువ చందన తాంబూలములతో సత్కరింపబడిరి.

23 నవంబరు మంగళ

నేటిరాత్రి 9 గంటలకు శ్రీయుత పండ్రంగి కృష్ణమూర్తిగారు పోతనామాత్య కృత భాగవతములోని కుచేలోపాఖ్యాన కథను జదివి పురాణముగా గావించిరి. శ్రీ కృష్ణమూర్తిగారి రాగయోగిణి కథావిధానము మనోహరముగా నుండెను.

ఈ యుత్సవ సాదస్యమున అత్యంతకృషి సల్పుటయేగాక, రెండవనాటి విందునకయిన వ్యయభారమును వహించిన శ్రీ త్రోవ్వడి తిప్పయ్య పంతులుగారు ఎంతయు ప్రశంసాపాత్రులు. విరమించుచున్న అధ్యక్షులగు వబ్బరాజు సుబ్బారావుపంతులు ఎం. ఏ. ఎల్. టి. గారు సమాజపక్షమున అందరికి వందనములు సమర్పించిరి. విరమించుచున్న కార్యదర్శులగు విద్వత్ లక్ష్మీనారాయణశాస్త్రి, జగన్నాథరావు గార్ల కార్యదక్షత ఎంతయు ప్రశంసనీయము.

"విలేఖరి"

అష్టావధానము

శ్రీ తిరుపతి వెంకటేశ్వరులలో నొకరగు బ్రహ్మశ్రీ దర్భిపల్లె వెంకటశాస్త్రిగారి శిష్యులును శతావధానులును ౨౦-౧౭ వత్సరప్రాయముగలవారును అగు శ్రీ సత్యసుందరేశ్వర కవులచే అనగా శాస్త్రిగారి మేనగోడలి కుమారులును శాస్త్రిగారి ద్వితీయపుత్రులును యువ సం॥ర కార్తీక బ॥౫ శుక్రవారమున [అనగా ౧౯౩౫ నవంబరు ౧౫వ తేదీ] దక్షిణహైద్రాబాదు బెంగాలు బ్యాంకుకు యెదుటనున్న శ్రీరాజా ప్రతాపగిర్జీ బహదురుగారి భవనములో శ్రీ యుత్ ఉస్మానియా కళాశాలాంధ్రాచార్యులగు బ్రహ్మశ్రీ రాయప్రోలు సుబ్బారాయకవిగారి యధ్యక్షతలో మధ్యాహ్నం ౧ గంట మొదలుకొని అష్టావధానము జరిగెను. దీనిని జరిపించిన మున్నూరుకాపు నాయకులు కవి కుమారులకు రు ౧౧౧-౹౹ లను, అధ్యక్షులవారికి శాలువను, కవి కిశోరముల గురువగు వెంకటశాస్త్రిగారికి— ప్రత్యామ్నాయముగా వారిపటమునకు— ఒక దండమును, ఒక శాలువను బహూకరించిరి.

శుభకార్యములకు స్టాకు

బొంబాయి వాన్సీచీరలు, బనారసు, సేలం, గద్వాల

లనేకరకములుగల క్రొత్త స్టాకు వచ్చియున్నది.

ఒకసారి వచ్చిచూడుడు.

ఆర్. ఆర్. గోపాల్

హెడ్ ఆఫీసు	టెలిగ్రాం: క్లాత్	బ్రాంచి:
పత్తర్ గట్టి.		ఆబిడ్స్ రోడ్
టెలిఫోన్ నెం. 576		టెలిఫోన్ నెం. 57

వసంతకుసుమాకరము.

ఇది సకలమేహములు కలిగినవ్యాధులు, అతిమూత్రము, మధుమేహము, రాచపుండ్లు, రక్తకాస, శ్వేతరక్తప్రదరములు, శుక్లనష్టములు, కండ్లు కాళ్లు మంటలు నివారణకు పరిపుష్టి, బలహీనత పోనడచి, ఆయుర్వృద్ధి, కాంతి, బలము, సంతానము కలుగజేయును. ఇందు బంగారము, మంచిముత్యము, కస్తూరి మొదలగునవి గలవు. తు॥ 1కి రూ 24-0-0.

శతపుట కృష్ణార్భక సింధూరము

యిది సమస్తక్షయలు, రక్తకాస, బహుమూత్రము. మూత్రమందు శక్కరపోవుట. మధుమేహము, నిద్రలేమి వచ్చినవారలకు బలమును కలిగించును. ఇది గ్యారంటీ సహితము, అతిమూత్రములను నివారణజేయును. తు. 1కి రూ 12-0-0.

మా ఔషధములు గాని, పుస్తకములు గాని కోరువారు వ్యాధిని తెలిపినయెడల తగిన అనుపానమును వ్రాసి పంపగలము. వి. పి. ఖర్చులు మీరే భరించవలెను. అడ్రసు:—

శ్రీ బాలపరమేశ్వరీ ఆయుర్వేదనిలయము

సికింద్రాబాదు రెజిమెంటల్ బజారు నెం. ౫౬౩

ఆయుర్వేదడాక్టరు ముత్తరాన బంగారయ్య

కృష్ణ భాగవతము

(విశేషము)

౫౩ సోమవారమునాడు రాత్రి గం 9॥ లు తరువాత నాంపల్లిలోని దేవీబాగులో వేమన రంగాలయ పక్షమున శ్రీయుత అక్కినేపల్లి జానకిరామారావు, హైకోర్టు వకీలు గారి ఆధ్వర్యమున కూచిపూడి భాగవతులచేత కృష్ణభాగవతము ప్రదర్శింపబడెను. వేదయ్యశాస్త్రిగారియొక్కయు గొల్ల భామలయొక్కయు నాట్యాభినయములు చాల ఆకర్షించినవి.

కావలెను.

తెలుగు, మహమ్మదీయ యువకులు వ్యాపారమును జరుపుటకు కావలెను. నెలజీతము ప్రకారము ... ఇయ్యబడును. దరఖాస్తులు ౧౦ పోస్టు బాక్సు నెం ... లేక

౦. ౮ ఆర్. నారాయణరావుగారు

వామన నాయకుగారి బంగళా,

గొలిగూడ, హైదరాబాదు.

శ్రీ కృష్ణ భవన్ రెస్టారెంట్

రుచ్యమగు ఫలాహారములు, మంచిభోజనము, ప్రయాణికులకు విశ్రాంతి సౌకర్యములు అన్నియు చౌకవెలలలో లభించగలవు. ఏ సరి సామానులుకూడ ఇచట అమ్మబడును.

కే. యస్. కృష్ణయ్యరు ప్రొప్రయిటర్

కింగ్ కోటిరోడ్డు హైద్రాబాద్ [దక్కను]

మానకొండూరులో కేంద్రసంఘ ప్రచారకుడు

ఈగ్రామము కరీంనగరుకు తాలూకాలో చేరినది. ఇచట గృహసంఖ్య ౯౧౫౦ జనసంఖ్య ౫౦౦౦ గలదు.

పాఠశాలలు

ఆంధ్రబాలికా పాఠశాల

మహమ్మదీయ బాలికా పాఠశాల

మాధ్యమిక పాఠశాల సర్కారువిగలవు.

టపాఖానా, యూనానీ వైద్యాలయము పోలీసు నాకాగలవు.

దేవాలయములు

౧. ఈశ్వరదేవాలయము. ౧. వెంకటేశ్వరాలయము గలవు. పూజా పునస్కారములు సక్రమముగా జరుగుచున్నవి.

వర్తకులు

ఈగ్రామమున సుమారు ౪౦ వర్తక గృహములుగలవు. వీరి స్థితిగతులను విచారించగా, ప్రస్తుతము పూర్వమున్నంత బాగులేదనియు, పరువాదుల ఆదాలభాగము తగ్గినదనియు, రెండు అణాలువ్యాపారము నిల్చియున్నదనియు చెప్పుచున్నారు.

హరిజనులు

ఇచట దేశముఖుగారగు శ్రీయుత ... గారు వీరహరిజనులకు ... దయయుంచుకొనుట మానుకొని, ప్రతిఫలము ... యిచ్చు చున్నారట. యిదెంతయు ప్రశంసనీయమైన విషయమై యున్నది.

ప్రబోధము

యిచ్చటి గ్రామస్థులు నా బోధను విని, శీతజ్వరము, బాలికా పాఠశాల, అస్పృశ్యత మరియు సాంఘిక దురాచారములు ఇత్యాదివిషయములనుగూర్చి, ఉపన్యసించవలసివచ్చెను. నా ౫—౨—౪౫ వరకు కొంతమంది సనాతన పండితులు నా బోధ వినవలదనియు, వినిన చెడుదురనియు ఇచ్చటి ముఖ్యులతో చెప్పిరి. మూఢప్రజలకు బోధించి బహుశ్రోతలను రాకుండజేసియున్నారు. అయినను బుద్ధిమంతులు కొంతమంది చాటుమార్గముగా, నన్ను పిలుపించుకొని వారి సంశయములను నివారణ చేయవలసినదిగా కోరనందున, నా శక్తికొలది వారికి తగు సమాధానములు చెప్పి నా కర్తవ్యమును నేను నెరవేర్చుకొంటిని.

జీ. రఘునాథ్‌మల్ బ్యాంకర్

హైద్రాబాదు—దక్కన్

G. Raghunathmull, Banker.
Hyderabad-Deccan

స్థాపితము. ౧౯౧౩.

హెడ్ ఆఫీస్	శాఖ
చాదర్ ఘాట్	పత్తర్ గట్టీ
తంతినెంబరు: ౧౨౪.	తంతినెంబరు. ౨౦౭.

కరెంట్ అకౌంట్, సేవింగ్స్ బ్యాంక్, స్పెషల్ సేవింగ్స్ బ్యాంక్, ఫిక్స్‌డ్ డిపాజిట్

వీటిలో యేదికావలసిన అకౌంటులలో మీయిష్ట ప్రకారము హాలీ, కల్దార్ డబ్బును ఉచితముగా ఖాతాలు తెరవవచ్చును. ప్రతిదానికి దానిగడ్డీ యివ్వనౌను, నిర్ణయవివరమునకు వ్రాయుడు. హాలీ, కల్దారుమార్పు మరియు బ్యాంకువిషయమై ప్రతిపనిని అందరికిని లాభముగ చేయగలము.

ప్రతిరకం బ్యాంకుల పనులుమీకు లాభముకలుగునట్లుగా చేయుచున్నాము. బంగారుసొమ్ములు గిర్వీపెట్టుకొని వడ్డీకియివ్వగలము.

ఎంపైర్ ఆఫ్ ఇండియా

లైఫ్ అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

స్థాపితము 1897.

హెడ్ ఆఫీసు:—బొంబాయి

మధ్యకాలములోని బోనసు

వెయ్యిరూపాయిల భీమాకు సంవత్సరమునకు

పూర్తిజీవితపు భీమామీద		ఎండోమెంటు భీమామీద
రూ 18 లకు	హెచ్చించబడినది	రూ 16 లకును

ఇప్పుడు ఎక్కువ బోనసుతోను తక్కువ ప్రీమియముతోను కూడినవి.

కరపత్రమును అడగండి—"ఎంపైర్ ఆఫ్ఇండియా" పట్టాల పై

ప్రత్యేక అభిరుచియెందుకు?

బ్రాంచి ఆఫీసు:—

బద్రుద్దీను బిల్డింగ్సు,

ఉస్మాన్ గంజ్—నైజాంషాహీరోడ్డు

హైద్రాబాదు (దక్కన్)

గోల్కొండ టాయిలెటు, గుడ్డల సబ్బులవరుస

గోల్కొండ టాయిలెటు సబ్బు—ముఖవర్చస్సు

గోల్కొండ గుడ్డలసబ్బు—మీగుడ్డలకు.

ఇవి బజారులోని చౌకసబ్బులకంటె ఉత్తమమైనవి. ఎందుకనగా వాటిలో చాలా ఎక్కువ నాణెమైన వస్తువులు చేరియున్నవి.

ఇవి మంచిసబ్బులలో ఉత్తమమైనవి. ఎందుకనగా అవి గుణములో సమానమయ్యు ఖరీదులో చౌక.

మీరు గోల్కొండ సబ్బులను కొనునప్పుడు స్థానిక పరిశ్రమను ప్రోత్సహించుటయేకాక మీడబ్బుకు ఉత్తమమైన విలువగలవాటిని పొందుచూ

అంతటను అమ్మబడుచున్నవి.

ది హైదరాబాదు సోపు ఫ్యాక్టరీ

ముషీరాబాదు.

ఇంగ్లీషు తెలుగు పారిభాషిక నిఘంటువు

మద్రాసు టెక్స్టుబుక్కు కమిటీవారిచే గ్రంథాలయములందుంచుట కామోదింపబడినది. రాజకీయార్థిక న్యాయశాస్త్ర వ్యవహారములకు, ప్రకృతిశాస్త్రములకు సంబంధించిన సాంకేతికపదములు అర్థములుగల విజ్ఞానకోశము 530 పుటలు. వెల 2—8—0

[2] అధినివేశ స్వరాజ్యము [డొమినియన్ స్టేటస్] „ 0—12—0

[3] సహకార పరపతిసంఘోద్యమము „ 1—0—0

వలయువారు,

దిగవల్లి వెంకటశివరావు, బి. ఏ., బి. ఎల్.,

బెజవాడ. అని వ్రాయవలెను.



గోలకొండపత్రిక

యువ సం॥ కార్తీక ౫ ౮

సోమవారము

కళాశాలల విద్య

ఈ సంవత్సర ప్రారంభమున (౧౭ వ తేదీ జూను) నైజాంకాలేజిలోను, ఉస్మానియా విద్యాపీఠమునకు చేరిన వైద్యకళాశాలలోను, యింజినీరింగు కాలేజిలోను, చేరగోరిన విద్యార్థులనేకులు చేర్చుకొనబడక పోవుటచే అప్పుడు కలిగిన సంచలనము అందరికిని జ్ఞప్తిలోనుండవచ్చును. ఆ సంచలనము లేవగనే ప్రజాపక్ష విద్యామహాసభ యొక్క స్థాయిసంఘము మరదృష్టులగు విద్యార్థులపక్షమున నైజాంకాలేజియొక్క పరిపాలకాధికారులకును, ఉస్మానియా విద్యాలయపాలకాధికారులకును, కళాశాలలో ప్రవేశము నిరాకరించబడిన విద్యార్థులకష్టములను విన్నవించి, వానిని తీర్చుట కేర్పాటుచేయ ప్రార్థించి యుండిరి. ఆప్రార్థనల ఫలితము నిప్పుడు స్థాయిసంఘమువారు, ప్రకటించినారు. అందు విమర్శనీయములగు కొన్ని యంశములు గలవు.

మొట్టమొదటిది ఉస్మానియావిద్యాపీఠపక్షమున స్థాయిసంఘమువారి సూచనల కీయబడిన జవాబు. వైద్యకళాశాలకు ప్రత్యేకభవనము లేదనుకారణమున అందలి మొదటితరగతిలో ౨౦ మంది మాత్రమే చేర్చుకొనబడిరని అధికారులనుచున్నారు. యింజినీరింగు కళాశాల విషయములోనలె ప్రభుత్వమువారికి కావలసినవారిసంఖ్య అంతవరకేనని వైద్యకళాశాల విషయమున చెప్పబడకుండుట జూడ, యింకను యెక్కువమంది అవసరమైనను కళాశాలకు భవనము లేనికారణ మొకటి మాత్రమే బాధించుచున్నట్లు తోచుచున్నది. అంతే నిజమగు నెడల, అట్లైనచో ప్రభుత్వమువారు వెంటనే భవనములేని కొఱతను దీర్చుట అవసరము. యింజినీరింగు కళాశాలలో చేరగోరినవారి కనేకులకు ప్రవేశము నిరాకరించబడెనో సమాధానమిచ్చుచు విద్యాపీఠాధికారులు అంతకన్న యెక్కువమందిని చేర్చుకొనినచో వారికి రాష్ట్రమందు యింజినీరింగుపని దొరకు అవకాశముండదనెడు కారణమును వెలిబుచ్చిరి. ఇక్కడగానున్న సమీపములోనున్న బ్రిటిషిండియాలోనైన ఉద్యోగము సంపాదించుకొన వచ్చుననుకొనిన అభిముఖు ఖా ఉర్దూభాషలో విద్య నేర్చుకొనిన వారక్కడ పనికిరారుగదా యని చెప్పబడెను. ఇక్కడ గమనించవలసినదేమన రాష్ట్రీయులలో అనేక సంఖ్యాకులకు ఉర్దూ మాతృభాషకానివారికి ప్రతివిషయమును ప్రారంభదశనుండికూడ ఆభాషలోనే నేర్పించుటచే యిదివరలో మేము అనేకపర్యాయములు చెప్పియుండిన కష్టములేగాక యిప్పుడిది యొక క్రొత్తవిధమైన అసౌకర్యము కనబడుచున్నది. అట్లనియిక్కడ ఉద్యోగము దొరకనివారు ఎచ్చటికైనను పోయి ఉద్యోగము సంపాదించుకొనుటకు వీలుండునట్లు (భగవదనుగ్రహమువలన మనకాదురదృష్టము పట్టకుండుగాక!) నైజాంభాషలోగాని జర్మనీభాష, ఫ్రెంచిభాషలలోగాని విద్యనేర్పవలసినదని కోరుట ప్రపంచమునం దధికభాగమునకు సంబంధము కూర్చుచట్టినయు, ముఖ్యముగా మనరాష్ట్రమును ఆనుకొని, సార్వభౌములగు బ్రిటిషువారి పాలనకు లోబడియుండు బ్రిటిషిండియాలో ఉద్యోగభాషయగు యింగ్లీషు భాషలో కళాశాలవిద్యను, (అంతకుక్రింది దశలో నిర్బంధముకాదు) నేర్పవలసినదని కోరుటవంటి దెంతమాత్రము కాదని యెంతటి హేతుదృష్టికైనను కనబడును. అదియునుగాక మనరాష్ట్రమందలి ప్రజాభిప్రాయమంతయు మెట్రిక్యులేషనువరకు ఆయావిద్యార్థుల మాతృభాషలలోను, అటుపైని యింగ్లీషుభాషలోను విద్యనేర్పించుటయే ఉత్తమపద్ధతియని విశ్వసించుచున్నది. దీనివలన అన్ని తెగలవారికిని సమాన సౌకర్యములు, సమానభారములు, ఉత్తమ విద్యాఫలితములు కలుగునని రాష్ట్రీయులలో అధికసంఖ్యాకులు దృఢముగ నమ్ముచున్నారు. కాబట్టి ప్రభుత్వమువారు విద్యావిధాన సంస్కరణమందు దీనిని గుర్తించకతప్పదు.

ఇక నైజాంకాలేజి విషయములో దానిపాలకవర్గమువారు ప్రజాపక్ష విద్యామహాసభయొక్క స్థాయిసంఘమువారికి పంపిన జవాబు చాల అతృప్తికరముగనుండుటచే స్థాయిసంఘమువారు దానికి ఖండనను విన్నవించుకొన వలసివచ్చెను. ఈకళాశాలలో యింకను యెక్కువమందిని చేర్చుకొనుటకు తగినంతస్థలములుగాని ఉపాధ్యాయులు గాని లేరు కావునను, యింకా యెక్కువ స్థలమును ఉపాధ్యాయులను కూర్చలేవనియు, అంతఖర్చును భరించుటకు పాలకవర్గము సిద్ధముగలేదనియు జవాబీయబడియుండినదని యెరిగెదము. ఫస్టుయియరులో నలుబదిమంది విద్యార్థులను త్రోసి, ఉపాధ్యాయుడు వారందరికిని వినబడునట్లు చెప్పలేకపోవుటలో కేంబ్రిడ్జి మొదలగు కళాశాలలలో చదువువారెరిగినదే. అదికాదనజాలము. అందువలన యేకళాశాలలోగాని చదువుకొను వారందరికిని ఉపాధ్యాయుడు సరిగా చెప్పగలుగుటకై విద్యార్థుల సంఖ్య ఒకపరిమితిలో నుండవలెననునది వాస్తవమే. అట్టిసందర్భములో చేరవలసిన వారి తెలివితేటల యాధిక్యతను బట్టి ఉత్కృష్టులను మొదట చేర్చుకొని, తర్వాత స్థలముమిగిలియున్నచో తక్కువ అర్హత గలవారిని చేర్చుకొను పద్ధతి తెలివితేటలకు ప్రోత్సాహమునిచ్చును గనుక ఆమోదించతగినదే. విశ్వవిద్యాలయమువారు కళాశాలలలో చేరనర్హతను నిర్ణయించియుండ తక్కువ అర్హత, యెక్కువ అర్హతయనుభేదము తగదను ఆక్షేపణయు యుక్తియుక్తముకాదు; అందరిని చేర్చుకొనుటకు చాలినంత యేర్పాటులేనప్పుడు చేర్చుకొనవీలైన కొలదిమందిని నిర్ణయించుకొనుటకు యేదో యొక ప్రమాణముండవలయునుగదా! తెలివిప్రమాణము అన్నిటిలోకి శ్రేష్ఠమైనదికాదని యెవరును అనజాలరు.

కాని నైజాంకాలేజి పరిపాలకవర్గమువారు కళాశాలలో చేరదగిన మెట్రిక్యులేట్ల సంఖ్య హెచ్చుపెరిగి, హైద్రాబాదు రాష్ట్రము బ్రిటిషుయిండియా దశకు వచ్చినదని వ్రాసినమాట నిజమైనచో—ఆమాట వారి విజ్ఞానమునకు తగినదికాదని మేము చెప్పవలసియున్నది. ఇట్లే నైజాంకాలేజి పాలకవర్గమువారి జవాబని స్థాయిసంఘమువారిచే ప్రకటించబడిన దానిలో పైజెప్పిన (౩) వ అంశము సాంతమున్ను, (౪) వ అంశము సాంతమున్ను చాల అనుదారములుగను అనుమానాస్పదకములుగను నున్నవి. ఈ రెండింటను ఉపయోగించబడిన వాదసరణి జూడ నిజాంరాష్ట్రమునకు నైజాం కాలేజి ఒక్కటే చాలుననియు, అక్కడనైనను ౧౦౦ మంది మాత్రమే చేర్చుకొనబడుదురనియు, బ్రిటిషిండియాలో యింతకంటె యెక్కువయేమున్నదనియు —అనుద్దేశములోనున్నది. ఇదిచదివినతర్వాత, స్థాయిసంఘ గౌరవ కార్యదర్శులకు దర్శనమిచ్చి ఆదరించి, విద్యాశాఖా మంత్రిపుంగవుడగు నవాబ్ మెహదియార్ జంగ్ బహాదర్ గారు నుడివినసానుభూతివచనములను మంగళమును చదువుటదృష్టమే పాఠకులకు లేకుండెడిచో వారెంతవిస్మయాగ్రహములలో తేలుచుండెడివారో! కనుకనే స్థాయిసంఘమువారు అనుబంధ ప్రకటన నొకదానిని పంపవలసివచ్చుట, మెహిదీ యార్ జంగ్ గారు పోయినవిశ్వాసములను కలిగించగల వచనములను చెప్పవలసివచ్చుటయు అవసరమైనదని తలంచెదము. నైజాం కాలేజి పాలకవర్గమువారి అనుదార వచనముల ఖండనను స్థాయిసంఘమువారే అనుబంధ ప్రకటనలో గావించియున్నారు. అవి స్థలాంతరమున చూడగలరు. మేము యింతమాత్రము సూచించ దలచెదము. కళాశాలలో జేరనర్హులుగానున్న అనేకులు త్రోసివేయబడినచో — అదియెంత నిరాశాజనకమో యోచించి ప్రభుత్వమువారు—దీనికంతయు మూలమగు మూలమగు ప్రాథమిక, మాధ్యమిక, సెకండరీ విద్యాశాఖలలో యేమిలోపములున్నవో గమనించి వాటిని సరిజేసి అక్కడ మంచి అస్తిభారము వేయునట్లు త్వరలో యేర్పాటుచేయవలసిన అవసరము కనబడుచున్నది. తర్వాత కళాశాల విద్య యనబడుదానికి అర్హులుకాని వారు మరేదో యొకదానికర్హులై యుండవలెను. వారిబుద్ధి, విజ్ఞానశక్తులకు తగినశాఖలను చాలినన్నింటిని రాష్ట్రమందు యేర్పాటుచేయవలసిన అవసరము గలదు.

కాని వీనికి నవాబ్ మెహదీయార్ జంగు గారు చెప్పినట్లు ప్రభుత్వమువారొక్కరే ఖర్చును భరించజాలరు. ప్రజలుకూడ ఆఖర్చును భరించవలసి యుండును. కాని ప్రజలను నలుగురిని ఒకచోట సమావేశపరచి వారి యభిప్రాయములను కనుగొని వారికి విశ్వాసముకలిగించి యెన్నివిధములనో శ్రమపడిననేగాని, ప్రజలనుండి విరాళముల నాకర్షించి తగినయేర్పాట్లుచేయుట కవకాశము కలుగదనునది నిజమే. ఇంతదూరము శ్రమపడిన తర్వాతగూడ యింతకాలమువరకు చూచుదృష్టినే రేపు స్థాపించబడబోవు ఖాసగీపాఠశాలలయెడకూడ చూపుచో బూడిదెలో హోమమగును. కాబట్టి యిప్పుడు ప్రభుత్వమువారు ద్రవ్యసహాయము చేయజాలరేని యితరవిధములు రెండువిధముల తోడ్పడుటవిధి. ఒకటి ప్రజాపక్షవిద్యామహాసభవారు ప్రజలకు విజ్ఞప్తి జేసికొనుట కవకాశమిచ్చుటకై మహాసభ జరుపుకొనుటకనుమతినిచ్చుట. రెండవది ఖాసగీపాఠశాలలయెడ తమ దృష్టిని ప్రసన్నదృష్టినిగ మార్చుట. మెహదియార్జంగు గారును యీరెండు అంశములను సానుభూతితో తిలకించినారు. మొదటివిషయములో తాము యెట్టి వాగ్దానము చేయజాలకున్నను, ప్రయత్నించి, ప్రభుత్వమునకు విశ్వాసము కలిగించిన ఫలము లభించకపోదను ఆశ కలిగించినారు. రెండవదాని విషయములో వారివిద్యా మంత్రిత్వకాలమంతా చరణ యెట్లుండునో చూడవలెను. ఎట్లైనను స్థాయిసంఘమువారి ప్రకటనాంతములో మంత్రిసత్తమునికి చూపిన కృతజ్ఞతను సమర్థించుచు, వారివలెనే ఆశించవచ్చును.

నవంబరు ౧౩వ తేదినాడు అబిసీనియాలో ఉత్తరరంగమందు మకోలి నగరమును, దక్షిణ రంగమందు గొరాహేనగరమును, డోలో నగరమును యిటలీసేనలు ప్రవేశించుటతో ఇటలీ అబిసీనియాలయుద్ధ నాటకమందు రెండవ అంకము పరిసమాప్తి నొందినదనవచ్చును. ఇప్పుడు యిటలీ సైనికాధికారులు తమ వశమైన ప్రదేశమున తమఅధికారమును సుస్థిరముగ జేయుటకు అన్ని కట్టుదిట్టములజేయుచు విశేషకాలము గడపుచున్నట్లు తెలియుచున్నది. మరల క్రొత్తదాడికై ప్రారంభించుటకు కొన్ని రోజులు గడువవచ్చునని యెంచవచ్చును.

మరియింతవరకు యిటలీసేనలకు వశమైననగరముల ప్రాముఖ్యమును మనమిపుడాలోచించుదము. ఈవిషయమున రెండు భిన్నాభిప్రాయములున్నవి. ఒక అభిప్రాయములో యీనగరములు యిటాలీయులకు చిక్కుటవలన గున్నంత సౌకర్య మేర్పడినదని తలచుచున్నది అనేట్లోచూడుడు. మకోలి టైగ్రిరాష్ట్ర ప్రధానవగరము. ఈ నగరము వశమగుటచే టైగ్రిరాష్ట్రమంతయు వశమైనది. ఈ నగరమునుండి అడిస్అబాబాకు (అబిసీనియా దేశమునకంతయు రాజధానినగరము) మంచి రోడ్ల సౌకర్యమున్నది. ఈనగరమున ఉప్పు యెక్కువగ ఉత్పత్తియగును. అఉప్పుపత్రలనే యిక్కడ, మనము రూపాయలు అణాలు మున్నగు నాణెములవాడినటు, వాడెదరు. ఇపుడు యిటలీ సైనికాధికారులు యీ నగరమున విమానములు దిగుటకు బయలుదేరుటకు తగిన వసతిగల ప్రదేశములను చూచుకొని బాగు చేసికొనుటకు ప్రారంభించినారట

ఇక గొరాహేనగరము. అబిసీనియా దేశమునకంతయు రాజధానియగు అడిసుఅబాబానగరమునకు తర్వాత ఆదేశమందు రెండవ గొప్పనగరము హరారు. దానికిఅనుకొని జిజిగ నగరమున్నది. ఆజిజిగనగరమునకు గొరాహే ౭౦ మైళ్ల దూరములో నున్నదట. గొరాహే అందువలననే గొప్ప కేంద్ర నగరమనియు, అందువలననే అబిసీనియా ప్రభుత్వ దానినెట్లైనను సంరక్షించుటకు తమసేనలకు ఉత్తరువులనొసగియుండెదనియు అనుచున్నారు. ఈనగరము చిక్కుటచే హరారు చిక్కినట్లేయట. హరారుచిక్కినదనగా జబూటినుండి అడిసుఅబాబాకు పోవు రైలుమార్గ మంతయు వశమైనదన్న మాటయేనట.

* * * *

కాని మరియొకరమున దేమనగా అడిస్ అబాబానుండి అడ్వాకుగల దూరములో అడ్వానుండి మకోలికి ౧౦వ భాగము మాత్రమేనట. ఇప్పటికిని యుద్ధప్రారంభమైన ౧౪ నెల దాటినది. ౧౪నెలకు ౧౦వ భాగము దూరము మాత్రమే వశమైనదనినచో తక్కిన ౯ పాళ్లను వశమగుటకు యీ లెక్కన యింక ౧౨౬ నెలలు పట్టును. అదియు యిటలీ పూర్వమువలెనే సకల నవీన యుద్ధసాధనములను కలిగియుండి, అబిసీనియా యిప్పటివలెనే నవీనయుద్ధ పరికరములులేక అట్లే యున్న పక్షమున మాత్రమే. బాంబుమిషి తలపెట్టి విమానములవలన యీ స్థిరులు వ్యత్యస్తములాయెనా, యిక యిటలీపాటు చెప్పనక్కరలేదు —పోటు సవనమునిగినట్లే.

మరి [illegible] గకరయో! ఇకఅంత పెద్దసట్టణమునుకొటు. కానికోటయు మట్టిగోడలట దానిచుట్టును చెట్లు, గుట్టలట. ఇట్టిదానిని ఇటలీయులు పట్టుకొనుటకు యుద్ధము ప్రారంభమైన రెండవ నాడముననే ప్రారంభించిరి. ౫౦ వ వారము అక్రమించిరి. అనగా సుమారు ౩ వారములు పట్టినది ఇటలీవారి సోమాలిలాండు సరిహద్దునుండి గొరాహేకు నాడాపు ౧౦౦ మైళ్లు, హరారు నగరమునకదు దాదాపు యింతేను యింక రెండింతలు పోవలసి యున్నది. ఆ మట్టిగోడలకోటనే వేలకొలది బాంబులకు భయపడక మూడువారముల కాలము విడువకయున్న అబిసీనీయు లెట్టివారలో ఊహించుడని వీరందురు.

రెండుపక్షముల వాదములందును కొంత కొంత నిజమున్నది. గొరాహే, మకోలినగరములు అబిసీనియా సంరక్షణయందు సైనికముగా మంచిపట్టు స్థానములనుమాట కాదనుటకు

యుద్ధవార్తలలో నమ్మదగినది స్వల్పమే

ఇటలీకి ప్రబలమైన ఆటంకము కనబడుచునే యున్నది

అబిసీనియావారి ప్రకటనలను యిటలీవారు ఖండించుట, తద్విపరీతము

[illegible]ంలేదు. కాని గమనింపవలసిన దేమన యింతవరకును అబిసీనియా సేనలు యిటలీ సేనలతో యెదురుగనిలిచి యుద్ధముచేయుటలేదు. ఇది అబిసీనియా సైనిక బలముయొక్క హైన్యతను చూపించునని యిటలీవారు చెప్పునది. ఒప్పుకొనదగినదే. కాని దానివలన యిటలీవారికి కష్టమేమియులేక రాజ్యమంతయు వశమగుచున్న దనవీలులేదు, కొనిచో ఒక్క మకోలీ వశమగుటకు రెండువారములును, గొరాహే వశమగుటకు మూడువారములును యేలపట్టును. నిజముగా అబిసీనీయు లూరకుండుటలేదు. వారు శత్రువునకెదురుగ నిలువక చాటుమాటులనుండి అదృశ్యులై అకస్మికముగ మీదపడి శత్రుసేనలకు నష్టము కలిగించుచున్నారు. ఇటలీలుముందుకు నడుచుకొలది వారు వెనుకకుపోవుటచేత యిటలీవారలను లోనికి రానిచ్చుచు రానిచ్చుచు, యీలోపల వారిసేనల బలమును చాటుమాటులనుండి పీడించి తగ్గింపజేయుచువచ్చి విసుగెత్తించి, అతి దౌర్బల్యస్థితికి దెచ్చినతర్వాత, తమబలము అధికముగనున్నదని విశ్వాసము చేసికొని—అప్పుడు ఎదిరిసేనలనుయుద్ధములో పీడించవలెనన్నట్లు కనబడుచునే యున్నది. ఇందుకు గొప్పకొండలతోను, లోతు లోయలతోను, దట్టమైన గుట్టలతోను నిండిన అబిసీనియా దేశ ప్రకృతియెంతయు సహాయకారిగ నున్నది. ఈలోపుగ నవంబరు ౧౫వ తేదినాడు యిటలీకి అన్నివిధముల సైనికోపయోగ పదార్థములను, యుద్ధమున యిటలీబలమును పెంచుటకు తోడ్పడుపదార్థములను జాతిసమితిలో సభ్యులగు దేశములనుండి యెగుమతి చేయకుండుటయు, అట్టి పదార్థములనన్నింటిని అబిసీనియాకు యెగుమతిచేయుటయు అమలుకు వచ్చుననుచున్నారు. అదియు అబిసీనియాకు అనుకూలమగును. అయితే యింతచేసి యిటలీ ఓడిపోదనిపించకుండుటకై తెరచాటున సమాధాన సంభాషణలు సాగుచునే యున్నవి.

ఇటలీఅబిసీనియా యుద్ధ వార్తలు మనకు రూటరుసర్వీసుకను కంపెనీవారిచే మూడుస్థానములనుండి చేరుచున్నవి. అందు సమీపతరమైనమార్గము రోమునుండి. రోమునగరముయిటలీదేశమునకు ప్రధాననగరముకదా! రెండవది అస్మార. ఇది ఆఫ్రికాలో అబిసీనియా దేశమునానుకొనియుండు ఇటలీవారి ప్రదేశమగు యిరిత్రియాలో నున్నది. ఇట్లు యుద్ధభూమినుండి యీరెండుస్థలములకు చేరినవార్తలు యితరదేశములకు పంపబడుటకుముందు—వాటిని యిటలీఅధికారులు తమకనుకూలముగ మార్పులుచేయుట కవకాశముగలదు. మూడవది అడిసుఅబాబానుండి వెడలునవి. ఈనగరము అబిసీనియాదేశమునకు ప్రధాన నగరము. కనుక ఇక్కడివార్తలన్నియు యిటలీకి ప్రతికూలములుగనుండుట కవకాశముగలదు. కావున రోమునుండియు, అస్మారనుండియు వెలువడిన యుద్ధవార్తలు తరచుగా అడిసుఅబాబానుండి చేయబడు ప్రకటనలచే ఖండించబడుట చూచుచున్నాము. ఇందుకు గత పంచ దినములందు రూటరుచే పంపబడినవాటినుండి కొన్ని యుదాహరణములు.

టైగ్రిరాష్ట్రము సంపూర్ణముగ యిటలీకి వశమైనట్లు యిదివరలో అస్మారనుండి వెడలినవార్తలు ప్రకటించియుండెనుగదా! అడిసుఅబాబానుండి నవంబరు ౧౧వ తేది వెడలినవార్త దానికిఖండనగా, "టైగ్రిరాష్ట్రప్రజలుయిటలీసేనలకును రాసుగస్సగారికిని స్వాగత మొసగుచున్నారని వార్తలు ప్రకటింపబడుచున్నవి. కాని టైగ్రిరాష్ట్రమువారు రాసుగస్సగారినొలనమును యెన్నటికిని సహింపరని నేనుగట్టిగ చెప్పగలను"అని టైగ్రిప్రాంతమునుండి అడిసుఅబాబాకువచ్చిన ఒకమతగురువు ప్రకటించెనని యున్నది. ఉత్తరరంగమున అబిసీనియా సైనికుల క్రమశిక్షణ, దేశభక్తి, స్ఫూర్తులయుదెంతమాత్రమును తగ్గలేదనియు, ఆహార పదార్థము[illegible]లను నాలినంతయున్నదనియు అతడు తెల్పెనట. ఈఖరితో అస్మారరోమములనుండి వచ్చువార్తల నష్టముచేసికొనుచో, అస్మారనుండి నవంబరు౧౧వ నాడు యిటలీ [illegible] జన్మదినమగుటచే జనరల్ డిబోనోగారు [యిరిత్రియాలో యిటలీ సైన్యాధిపతి] కొలవుదిరి మకోలి నగరముప్రవేశించ అక్కడ రాసుగస్సగారు తెల్లగుఱ్ఱమెక్కి నగరద్వారముకడ్డ [illegible] నగిరని వెడలినవార్తయు నవంబరు౧౫వ తేదీ [illegible]డు టైగ్రిరాష్ట్రమును యిటలీసామ్రాజ్యములోచేర్చు ఉత్సవము [మధ్య జనరల్ డిబోనో, ఒకప్రక్క రాసుగస్స, యెడమప్రక్క ముసోలినీగారికుమారులడు కౌంట్ కెయినోగారు అనుచరులతోనహా ఊరేగుచుండ] జరుపబడెనని మకోలెనుండి వెడలినవార్తయు నిస్సారములని తేలిపో[illegible] అంతేగాదు, టైగ్రిరాష్ట్రములో కొంత [illegible]మునుమాత్రమే యిటలీ సేనలు స్వాధీనము [illegible] కొనెననియు, టైగ్రి రాష్ట్రమందంతటను [illegible] పినను ౧౬ వేలమంది జానిసలు లేరు [illegible] యిటలీవారు జయించిన ప్రదేశముల [illegible] ౧౬వేలమంది జానిసలకు స్వాతంత్ర్య మి[illegible] మని ప్రకటించినమాటలో సత్యము లేదనియు అబిసీనియా ప్రభుత్వమువారు నవంబరు ౧౪ వ తేదినాడు ప్రకటించినారు. నిరాయుధులగు సామాన్యజనులను, స్త్రీలను, బిడ్డలను చంప[illegible]కే యింతవరకు యిటలీకిచెల్లినదనియు ఆ ప్రకటనలోగలదు. నవంబరు ౧౪వ తేదినాటి మకోలివార్త అబిసీనియా రాష్ట్రములో నంతోక[illegible] కు ౧౬వేల చదరపుమైళ్లు యిటలీకి వశమైనట్లు తెలిపినది.

అనలేలో అబిసీనియా విజయము

నవంబరు ౧౬వ లేదినాడు అబిసీనియా ప్రభుత్వమువారు గావించినయొక ప్రకటనలో దక్షిణరంగమున హరారు నగరమునకు ౧౬౦ మైళ్లు ఆగ్నేయదిక్కులోనున్న డగాబరు నగరముయొక్క సమీపమున అనలేఅను గ్రామమువద్ద అబిసీనీయులు యిటలీసేనల నెదిరించినట్లును, [illegible] కేవలము తుపాకులతో మాత్రమే, యిటలీసైనికులు టాంకుల నుండి మరఫిరంగులతో నణచివేయుచున్న బుల్లెట్ల వర్షమును సైతము లెక్కించక పోరాడి యిటలీపక్షమునుండి ౪ టాంకులను రెండు మరఫిరంగి మోటారులను పట్టుకొనినట్లును, యిందుజరిగిన ఘోరరణములో ౯ మంది యిటలీ సైనికాధికారులు, పెక్కురు యిటలీ అస్కారి సైనికులు మరణించినట్లును, పెక్కుమంది ఉభయపక్ష సైనికులును గాయపడినట్లును, యిటలీసైనికులు నిర్గ్యాంతులై పారిపోయినట్లునుగలదు. ఇట్లే ఉత్తరరంగమున ఒక యిటలీ సైనికదళము సెదిర్చి దాని నాయకుని పెక్కుమంది సైనికులనుగూడ చంపిరట. పై అనలే విజయమును బలపరచుచూ నవంబరు ౧౬వ తేదినాడు హరారునుండి వెడలిన రూటరువార్త అనలే పోరాటములో ౧౬౦ మంది యిటలీ సైనికులు మరణించినట్లును, వేయిమంది సైనికులు ఖైదీలైనట్లును చెప్పుచున్నది. కాని ఇది అసత్యమని యిటలీ ప్రభుత్వమువారి నవంబరు ౧౬వ తేది ప్రకటన ఖండించుచున్నది. తొలుత మకోలీ చాలా అబిసీనీయుల జయమూహించెనట్లు రూటరు చెప్పినది.

[illegible]

వ్యాయామచర్చ

శ్రీ గోలకొండపత్రికాధిపతిగారికి

[illegible] దేవరకొండలో యేమోకాని దొస్స [illegible] యొక్క ప్రోత్సాహము లేపెను. అతడు ఆంధ్ర[illegible]సభా [illegible] వ్యాయామపద్ధతి పెంపొందుటకై [illegible] విను ఆహ్వానసంఘము వారొనరించి వారి [illegible] సంతోషమైనది. ఈవిషయములో [illegible] కొన్ని సూచనలు చేయుచున్నాను [illegible]లో పది దినములు ఉదయము నుండి [illegible] వరకు [వ్యాయామము [illegible] — అనగా చాలనుండిన] [illegible] పెట్టవలెను.

[illegible] నిశ్చయించినప్పుడు అంద్రమ లెక్కలకు [illegible]వలెను. అట క్రీడలవియా ప్రథమ [illegible] కొరకు ఏర్పాటు చేయవలెను.

౧ మైలు ఊరుకుడు పందెము

అర మైలు

[illegible] ఊరుకుడు పందెము ౧౫ ఏండ్ల లోపలివారికి

దుముకుట దీర్ఘదుముకు (Long jump)

ఉర్ధ్వదుముకు (High jump)

[illegible]దుముకు (Pole jump)

[illegible] [illegible]లోనికి [illegible] తో యెగురుచుపోవుట]

దండాలు

బస్కీలు

కర్రత్రిప్పుట

గుండువిసరు

ఈ సంవత్సర మీ పందెములు చాలును

నాయకులకును, ఉపన్యాసకులకును ఆహ్వాన సభ్యులకును కేంద్రసంఘ కార్యనిర్వాహకులకును ప్రత్యేకముగా ఉపవనుపందెము ఏర్పాటు చేయవలెను. ఈ పోటీలలో మొదటివానికి, రెండవవానికి బహుమతులియ్యవలెను. ఈప్రకారము [illegible] బహుమతులియ్యవలసియుండును. మొదటి బహుమతి ౧౫ రూపాయిలదియు రెండవది మూడు రూపాయిలది ఇట్లు ఇచ్చిన ౧౦౦ రూపాయిలు ఖర్చగును దీనిలో హెచ్చుతగ్గులు చేయుట ఆహ్వానసంఘము నిర్ణయించిన ఆహ్వానసంఘము వారు చేయవచ్చును.

ఇదేసందర్భములో నేను పత్రికలోని ప్రధాన వ్యాసమును [illegible] నా కింకొక యూహ కలుగుచున్నది. ఏదియు నిశ్చట తెలుపుకొనెద. అసలు [illegible] సాధారణముగ సనాతనపాఠశాలలలో; [illegible] ఇంగ్లీషు లెక్కలు, ఉపన్యాస [illegible] పెన్సిలలో మార్కులు తక్కువచ్చి ఆటలలో ప్రవీణుడైన విద్యార్థిని హీనముగాచూతురు. అందుచేత ప్రతి విద్యార్థియు

"శరీరమైతేను కుటుంబ రక్షణమగా ప్రోల్చలి తాళినని సంపుట ప్రకర కొంతార మస్యంబువకా గెరవాటుల్ గోవి"

అని చెప్పిన వాక్యములకె గ్రంథముల [illegible] దుర్బలులై [illegible] పోవుచున్నారు. కావున ఉస్మానియా విద్యాపీఠము [illegible] అన్ని వారుములకు మార్కులు [illegible] అటులనే, జిల్లాలు హైస్కూళ్లకు [illegible] ఏర్పాటు చేసి తెక్కలకు [illegible] ఈ వ్యాయామముల మార్కులు [illegible] పరీక్షలలో [illegible] ప్యాసు [illegible] చేసిన ౮-౫ ఏండ్లలో విద్యార్థుల దృఢకాయులై [illegible] మంచి పెహ్లేనానులగుటలో సందేహము లేదు.

ఇట్లు

భాస్కర రామమూర్తి పంతులు

మరియొక జాబు

౮-౧౧-౧౯౩౫ కృష్ణాపత్రికలో డాక్టరు "అంబేద్కరు"గారికి [illegible] అలీసాహెబుగారు మహమ్మదీయమతం [illegible] కోరబడినవని [illegible] [illegible] వశేషములకన్న మహమ్మదీయమును [illegible] ప్రత్యేకమైనదని నిర్ణయించుటకు [illegible] "హిందూ" [illegible] [illegible] వ్రాసినందుకు [illegible].

హిందూమతం అన్నివిధాల [illegible]. మహమ్మదీయమతం అన్ని సంఘాలకు ప్రాంతీయ [illegible] అంబేద్కరుగారు మహమ్మదీయమతం పుచ్చుకొంటే హిందూమతంవల్ల వారికప్పుడే ఉండాలన్నది [illegible] తొలగి [illegible] [illegible].

[illegible] హిందూమతంలో [illegible] పాటు కొన్ని, కులతత్త్వాలు నిజం [illegible] హిందూదేశంలో అక్కడక్కడ [illegible]యున్నవి. హిందూమతంలో చేరకపోతేం లేదు పలంకేసు హిందూదేశం [illegible]మతాలకు, [illegible] సంఘసంస్కర్తలు, ధార్మికులు, నాగరికత అను పుట్టినిల్లు అగుటచేత యిక్కడి ప్రతివిషయము [illegible] యున్నది. అందుచేత తమకుపర [illegible] విషయము కవిగారిదృష్టిలో దోషముగా కనపించుట ఆశ్చర్యముకాదు. ఈవిధమున వివిధజాతులతో తెగలతో భాషలతో, నాగరికతలతో విలసిల్లిన దేశము మరొక్కటి యీ ప్రపంచంలో లేదు. అసలు యీదేశానికున్న గొప్పతనమేయిది. అందుకనే హిందూదేశము నిఖిలజగత్తుకు మకుటప్రాయముగా నున్నదని మన [illegible]. ఇక్కడయుండు పుణ్యాన [illegible], చెట్లులో గుట్టలో యీశ్వర సందర్శనము పొందు మహాపురుషులు మెచ్చుకొనుచు యుండరు మనకు అడుగుఅడుగున దేవాలయము. ఇటువంటి దేశమున్న వానికదోషమన, "హిందూ"అంటే [illegible] [illegible] [illegible] చెల్లను.

అనేకయుగములక్రిందట, నాగరికతెగను జెందిన [illegible] తమసాంఘిక జీవనమునకు యెక్కడకరంపమువచ్చి పోతుందో అన్వేషణంతో తప్పదు మార్గం [illegible] సంఘబాహ్యులుగా జేసినాండ్లను బుద్ధిరాగలందులకు, అప్పుడక తమకు తెప్పనిసరియని తోచినకొన్ని నిర్బంధాలు [illegible] ప్రయోగించి [illegible] పంచములంటూవాడినారు అకాలమున [illegible] అవసరమే అయియుండవచ్చును. సహజముగా అప్పటివారి స్వచ్ఛందజీవనమునకు పంచములు కంటకములుగా యుండుటచేతనే వారిని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యున్నారు [illegible] [illegible] [illegible] కనుంచులలో గల ఆశ్చర్యమేమియును లేదు. అంతేకాని గీతవంటి పవిత్రగ్రంథము జన్మించిన నేల యుక్త [illegible] కారణమగునని. ఈలాంటి కారణములను సహాయముగాగొని హిందూమతము [illegible] సాహసము. మంచినైనను [illegible] ఒక ఆచారము అలవాటైన [illegible] దానిని తొలగించుటం చాలాకష్టం. అయినాగాని నవ్యసంస్కారముచేత బలవత్తరమై వారిబుద్ధిమార్పి యొకదానికి [illegible] [illegible]. దానుచేసినవారు పంచమవని తెల్పుటకు అనేక కారణాలు నిరూపించుచున్నారు. [illegible] పాంతము [illegible] చూపించుతాను

చివరకు గెలువలేకపోతే అబద్ధాలుకూడా ఆడుతారు. ఇదంతా వారివారి మంచి చెడుకర్మల యొక్క సంస్కారబలమని వివేకానందుడు చెప్పాడు. హిందువుడు మంచిపేరు తీసుకొని వస్త్రాగసి మహమ్మదీయులను చేసెదరు. ఇదంతా యేమిటంటారు. సంస్కారం [illegible] మతంలో యేమిలోటుంది అందుచేత అనేకవేల సంవత్సరములనుండి హిందూసంఘంలో వెళ్ళాని పోయిన, నేను దురాచారం అనుకొనే యీ ఆచారం తొలగించటానికి మనవాళ్లు తలపనకు వస్తూయున్నారు. కేవలం ఒక్కనాటితో అదివరకే విషయం యిన్ని సిద్ధాంతగ్రంథాలతోకూడ [illegible] లేకపోతూయున్నారు. ఇదంతా సంస్కారబలం. దీనినేను శాస్త్రమంటున్నాను

హిందూఅంటే [illegible] [illegible] హిందూగర్భ [illegible] భేదించుకొని యీనాడు [illegible] ఇక [illegible] పునవారి [illegible] ని మనఅందరికి [illegible] దానిని దేశమనిఅంటూ యుంటే అగౌరవమంతా మనదేనా? హిందూ[illegible] మొదట మహమ్మదీయులదే ప్రథమ మహమ్మదీయ దండయాత్రలను మొదలుకొన్న హిందూజాతికివారడిన హిందూనామకరణము సకలఆర్యావర్తమునకు వర్తింపజేసినది నాటిమహమ్మదీయ ప్రభుత్వము తప్ప మరేమియుకాదు. సెడన్నచో [illegible] హిందూనామము పరమపవిత్రమై ఖండఖండాంతరవాసులకు పూజ్యమైనది.

గాంధీగారు పంచములకు హరిజనులని పేరుంచినకారణము సర్వజగత్సాక్షి కర్తయగు భగవంతునికి ప్రియమైనజనులని సూచించుటకేయగునుగాని కవిగారనుకొనినట్లు దొంగలని పిలుచుటకుకాదు. సర్వమానవోద్ధరణకు కంకణము కట్టుకొన్న మహాత్ముడు పంచములను దొంగలనిపిలుచునంతటి నైచ్యమునకు పాల్పడిరను కవిభావమేహిందూ మత,తత్త్వ విచారణయందు [illegible] మనకవిగారికి తోచ్చిడి యుండవచ్చునని నేనూహించుచున్నాను. ఎందుకన్నచో కవిగారు హరికనామాలు వ్రాయుచుచిన్నారు

ఆర్యసమాజమతము మహమ్మదీయమతము నుచూచి నేర్చుకొనినదట క్రైస్తవ మత ప్రారంభమున యుద్భవించిన మహమ్మదీయ మతము క్రైస్తవమతానుకరణమని చెప్పుట యెంతటి న్యాయమో అర్యసమాజము మహమ్మదీయ మతానుకరణమని చెప్పుట అంతటి న్యాయమే. వ్యాపారనిమిత్తమై శీతియాప్రాంతములకు వెళ్లిన మహమ్మదునకు అప్పటికేవ్యాపించుచున్న క్రైస్తవమతమును చూచి యేమహమ్మదీయ మతము ను కనుగొనెననువారుకూడగలరు, ఇదంతయును వట్టిఆందోళనతప్ప మరేమియును లేదని కడపటిసారి మనవిచేయుచున్నాను

కాని అంబేద్కరుగారు త్వరపడి యేకార్యమును చేయకలరని నామనవిదియు యున్నది.

—మాడపాటి [illegible]రావు.

ఉన్నతవిద్య్య ఖాన్గీ విద్యా సంస్థలు చూచుకొన దగినదే

మొదటిపేజి తరువాయి

(౨) హైద్రాబాదు సంస్థానము బొంబాయి రాష్ట్రముకంటెను, మద్రాసు రాష్ట్రముకంటెను కళాశాలలలో చేర్చుకొనఁడు విద్యార్థుల సంఖ్యవిషయమున తీసిపోలేదను వచనము ఖండింపబడెను. ౧౯౨౮-౨౯ లో బొంబాయిరాష్ట్రమందు ౧౧౧౯౯-౨ మంది విద్యార్థులును, మద్రాసు రాజధానిలో ౧౫౦౦౦ మంది విద్యార్థులును కళాశాలవిద్యపొంది యుండిరని చూపబడెను. కాని ౧౯౨౯-౩౦ [౧౩౩౯ఫ.]లో హైద్రాబాదులో కళాశాలవిద్యను నేర్చుకొనుచున్న వారి సంఖ్య ౧౧౫౦ మాత్రమే ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు సంబంధించిన విద్యార్థులును యింకు చేరియున్నారు. బొంబాయి విశ్వవిద్యాలయమందు ౧౯౩౮లో ౭౨౮౭ మంది మెట్రిక్యులేటులైరి, ౧౭౦౦౦మంది విద్యార్థులు కళాశాల విద్యనభ్యసించుచుండిరి. బొంబాయి రాష్ట్రములో ప్రభుత్వకళాశాలలలోకూడ సంఖ్యక్రింది విధముననుండెను.

యల్ఫిన్ స్టోన్ కాలేజి—ప్రొఫెసర్లు ౧౭, విద్యార్థులు. ౬౨౧గుజరాత్ కాలేజి-ప్రొఫెసర్లు౧౯,విద్యార్థులు ౫౮౩. ఇస్మాయిల్ కాలేజి, అంధేరి—ప్రొఫెసర్లు ౧౮, విద్యార్థులు ౩౧౩.

(౩) హైద్రాబాదు బ్రిటిషుయిండియా సేతకి వచ్చినదనియు, కళాశాలలో చేరదగిన మెట్రిక్యులేట్లసంఖ్య చాల విపరీతముగ యెక్కువైనదనియు, నిరుద్యోగము సంభవించకుండ రక్షించుట ప్రభుత్వమువారి విధియనియు చెప్పఁబడిన యాక్షేపణలను స్థాయి సంఘము ఖండించెను. ఇంతవరకు లభించిన అంకెలను చూప ౧౩౪౯ ఫ. [౧౯౨౯-౩౦] లో ౧౧౪౯ విద్యార్థులు మాత్రమే మెట్రిక్యులేషన్ పరీక్షకు లేక దానికి సమానమగుపరీక్షకు హాజరైరనియు, వారిలో ౫౪౭మంది మాత్రమే ఉత్తీర్ణులైరనియు చూపబడెను. ౧౩౪౦ఫ.లో ౧౨౦౭మంది పరీక్షకు హాజరుకాగా వారిలో ౫౬౦ మంది ఉత్తీర్ణులైరి. ఈరెండేండ్లలోను యీరాష్ట్రమందలి కళాశాల విద్యార్థులసంఖ్య వరుసగా ౧౧౫౯ మరియు ౧౨౧౨మాత్రమే, ఈసందర్భమున, పెద్దరాజధానులమాట వదలి, మైసూరు సంస్థానములో ౧౯౨౯లో ౨౪౧౦మంది విద్యార్థులు కళాశాలవిద్య నభ్యసించిరనియు, మధ్య రాష్ట్రములో ఆదేసంవత్సరమున ౧౭౦౦ మందియు, ౧౯౩౫లో ౨౫౫౬మందియు కళాశాలవిద్య నభ్యసించిరనియు, సూచించబడెను. అంతేగాక ౧౯౨౮సం॥ప మైసూరు ప్రభుత్వవిద్యాశాఖ నివేదికలోని అంకెలనుచూపించి, ఆ సంస్థాన ప్రభుత్వమువారు ౩౦౦౦ విద్యార్థులకై హాదాపు ౯ లక్షల రూపాయలను ఖర్చు పెట్టిరనియు, హైద్రాబాదు ప్రభుత్వము ౧౯౩౮సం॥లో [౧౩౪౭ఫ.] ౧౪౦౦ కాలేజి విద్యార్థులకై ౧౧లక్షల రూప్యములను ఖర్చుచేసియుండెననియు చూపబడెను. గొప్పగొప్పవాటిని తక్కువచేయటతో పోల్చుచున్నారను ఆక్షేపణరాకుండుటకై మైసూరురాష్ట్రమును మధ్యరాష్ట్రమును పోలికకై గ్రహించబడిన సంగతి స్పష్టమే. అంతేగాక ౧౯౩౧లో మైసూరుసంస్థానములో ౧౯౩౧సం॥ప జనపరిగణననివేదిక ప్రకారము మైసూరు రాష్ట్ర జనసంఖ్యలో చదికి పోదగిన వయస్సుగలవారిసంఖ్య నూటికి ౧౫ వంతున లెక్కించగా అందులో చదికిపోవు బాలబాలికలసంఖ్య ౧౦౦౦౦ మందికి ౩౨౭ మందివంతున నుండెను. ఇదేవిధముగ చదికిపోదగిన వయస్సుగల పురుషుల సంఖ్యనుమాత్రమే తీసికొని చూచినచో అందుచదికిపోవుబాలురసంఖ్య౧౦౦౦౦కి ౫౦౧౦వంతునమాత్రమే యుండెను ఇట్టే స్త్రీలసంఖ్య యగూడ చూచి అందులో చదికిపోదగిన వయస్సుగలబాలికలలో చదికిపోవుబాలికల సంఖ్య ౧౦౦౦౦ మందికి ౧౨౪౦ వంతున మాత్రమేయుండెను. మొత్తమువిూద వ్రాత చదరప్రమైలుకు ౧౧౦ జన్మవంతున నుండెను. జనసంఖ్యనుబట్టి ప్రతి ౧౫౦ మందికి ౧౦ [illegible] నుండెను. చదికిపోదగిన వయస్సుగల ప్రతి ౩౯౧ మందికిని ౧౧మంది విద్య నేర్చుకొనుచుండిరి. మొత్తము జనసంఖ్యలో ప్రతి ౨౫౫౯ మందికిని ౧౦౦మంది విద్య నేర్చుకొనుచుండిరి. హైద్రాబాదు రాష్ట్రములో ౧౯౩౦-౩౧ [౧౩౪౦ ఫ.]నివేదికనుబట్టి చదికిపోదగిన వయస్సుగలవారిసంఖ్య మొత్తము జనసంఖ్యలో నూటికి ౧౫వంతున అని లెక్కించినచో అందుబళ్లలో చదువుచున్న వారిసంఖ్య ౧౦వేలమందికి ౧౫౨ మందిమాత్రమే. చదికిపోదగిన వయస్సుగలబాలురసంఖ్యలో బళ్లలో చదువుచున్న బాలురసంఖ్య ౧౦వేలమందికి ౨౫౭ మందియుండెను. చదికిపోదగిన వయస్సుగలబాలికల సంఖ్యలో బళ్లలో చదువుచున్న బాలికలసంఖ్య ౧౦వేలమందిలో ౪౯౦ వంతుననుండెను. మరియు విశ్వవిద్యాలయములో ప్రకటించుటకు వలసిన అర్హతను విశ్వవిద్యాలయమువారే యేర్పరచియుండగా తక్కువ అర్హతగల విద్యార్థులను యెక్కువగా చేర్చుకొనినచో పరీక్షలందు తప్పిపోవువారిసంఖ్య యెక్కువగుననియు, తక్కువఅర్హతగల గ్రాడ్యుయేట్లు తయారగుదురనియు వెంటపెట్టతగదని నైజాం కాలేజి బోర్డువారికి తెలియజేయబడినది. దీనికి తగినమార్పు కావలెనన్న ప్రాథమిక మాధ్యమిక విద్యను సంస్కరించి మెట్రిక్యులేట్ల అర్హతను వృద్ధిచేయవలెను,

[౪] ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకొనెడిపక్షమున యిపుడుండు సామర్థ్యముకూడ పోవునని చెడి ఆక్షేపణ విషయములో, సుమారు ౧౦౦౦మంది విద్యార్థులుగల ఖాన్గీ పాఠశాలల మాట వదలిపెట్టి, బొంబాయి రాష్ట్రములో ప్రభుత్వ కళాశాలలలో విద్యార్థులసంఖ్యను చూచినచో విద్యార్థులసంఖ్య అంత యెక్కువగ కాని అంతతక్కువగాని యుండక మధ్యలో నుండవలెనను వాదము యీ సంస్థానములో యింకను వ్యాపించవలసియున్న స్థితిలో, యెంతమాత్రము తగనిదని తేలుచున్నది. విద్యావంతులలో నిరుద్యోగము లేకుండచేయుటకై కళాశాలలలో చేరువారిసంఖ్యను తక్కువచేయు పద్ధతిని యింతవరకు బ్రిటిషిండియాలో యే రాష్ట్రముగాని అవలంబించియుండలేదు బొంబాయి విశ్వవిద్యాలయమునకు చేర్చఁబడిన కళాశాలలు ౩౬ అందు ౧౩౫౦౦ మంది విద్యార్థులు చదువుచున్నారు. మధ్య రాష్ట్రములో ౧౧ కళాశాలలున్నవి. అందు ౨౫౦౦ మంది చదువుచున్నారు. ౧౯౨౮-౨౯ లో మైసూరు విశ్వవిద్యాలయములో ౪౭౦మంది సైన్సు, ౨౪౯ మంది యంజనీరింగు, ౧౫౩ మంది వైద్యము చదివిరి. భారతదేశము సంస్థానము లన్నిటిలోను గొప్పదగు హైద్రాబాదు సంస్థానము యీక్రింది అంకెలవల్ల యిక ఉన్నతవిద్యావ్యాప్తిని అపవలసినస్థితి వచ్చినదనితలచుట దురదృష్టముగాక మరేమని చెప్పవలెను. ౧౩౩౯ ఫ. [౧౯౨౯-౩౦]లో ౪౬౧ మంది ఆర్ట్సు, సైన్సు చదివిరి. ౫౯ మంది లాచదివిరి ౫౧మంది వైద్యము చదివిరి. ౪౫మంది యంజనీరింగు చదివిరి. ఈవిధముగా యీసంస్థానములో వ్యాపించియున్న విద్యావిహీనతను చూచినచో ఉన్నతవిద్య వ్యాపించుట తక్కువయింకను యెక్కువ అవకాశముగలదని తెలియునని స్థాయి సంఘమువారు నిరూపించిరి. ౧౩౪౦ ఫ. [౧౯౩౦-౩౧] లో నైజాం కాలేజికి అనుబంధములుగానుండినవి రెండు యింగ్లీషుపద్ధతి హైస్కూళ్లు ఉభయపద్ధతులు [యింగ్లీషుపద్ధతి ఉర్దూపద్ధతి]గల హైస్కూళ్లుగా మార్చబడెను. అట్లు చేయుటలో ఉద్దేశ్యము వాటిని ఉస్మానియా హైస్కూళ్లుగ మార్చుటయైయుండెను. ప్రభుత్వమువారు ఉస్మానియా కాలేజిలో విద్యార్థుల సంఖ్యను, హెచ్చించవలెనను ఉద్దేశ్యముతో చాలినంత ద్రవ్యము లేదనిగాని, చాలినంతమంది విద్యార్థులు లేరనిగాని సాకుపెట్టి నైజాం కాలేజిబలము తగ్గింపవలదని కోరబడెను.

ఈ అనుబంధ హైస్కూళ్లను నైజాంకాలేజి పాలకవర్గాధ్యక్షులని సముఖమున ౧౫-౯-౩౫ నాడు సమర్పించుకొనబడెను కాని సమర్పించునప్పుడే రాయబారులు దర్శించుకొని విన్నవించుటకు అనుకూలమైనరోజును నిర్ణయించవలసినదని ప్రార్థించబడెను. కాని పాలిసీకి సంబంధించిన సమస్యలందు చేరియుండుటచేతను, రాయబారుల విజ్ఞప్తిని వినుటకు రోజు నిర్ణయించేయబడకపోవుటచేతను,తుదిశస్థాయి సంఘ గౌరవ కార్యదర్శులకు దర్శనమైన నీయవలసినదని ఆ అధ్యక్షులవారు ప్రార్థించబడిరి.

గౌరవనీయులగు విద్యాశాఖా మంత్రియగు నవాబ్ మెహిదీ యార్ జంగ్ బహదర్ గారు దయతో ౯ నవంబరు ౧౯౩౫ నాడు దర్శనమిచ్చిరి. విద్య వ్యాపించరాదని తమ యభిప్రాయముకాదనియు, విద్య వ్యాపించుటచే నిరుద్యోగము హెచ్చుపెరుగునని తలచువారిలో తాముకరముకాదనియు. తగినవిద్య నేర్పించుటవలననే ఆర్థిక సమస్య సులువుగా పరిష్కారమగుననియు, యీ పారిశ్రామికకాలమందు జనసమూహములలో జన సామాన్యమును విద్యావిహీనులుగను దరిద్రులుగను నుంచుటకంటె వారిని విద్యావంతులను గావించినచో వారిప్పటికంటె శ్రేయస్కరమైన జీవితమును గడుపగల్గుదురని తమ దృఢవిశ్వాసమనియు మెహిదీ యార్ జంగ్ గారు స్పష్టముజేసిరి. ప్రభుత్వమువారి ఆదాయము యెంతవరకువచ్చునగనుక! కాబట్టి ప్రభుత్వమువారు యింతకంటె యెక్కువ కళాశాలలను స్థాపించజాలరనియు, ప్రజాహితబుద్ధిగల ఉదారులు విద్యాసంస్థలను ప్రారంభించవలెననియు యీ విషయములో ఖాన్గీ ఉద్యమమును ప్రభుత్వమువారు సానుభూతితో చూడగలరనియును వారు చెప్పిరి. ప్రభుత్వమువారు సెకండరీవిద్యను సంస్కరించ దలపెట్టియున్నారని కూడ నవాబుగారు చెప్పిరి. స్థాయిసంఘ కార్యదర్శులు మాట్లాడుచు, బొంబాయి రాష్ట్రములోను, మధ్యరాష్ట్రములోను, మైసూరు రాష్ట్రములోను కళాశాలలలో విద్యార్థుల సంఖ్యనుబట్టి చూచినచో నైజాం కాలేజిలోను. యింజనీరింగ్ కాలేజిలోను, మెడికల్ కాలేజిలోను యింకను యెక్కువమంది విద్యార్థులను చేర్చుకొనుటకవకాశముగలదని తాము హృదయపూర్వకముగ నమ్ముచున్నామని చెప్పిరి. ఎక్కువమందిని చేర్చుకొనుట ఖర్చు యెక్కువ కావచ్చును,కాని దానినిసైరించవలెననిరి. నైజాం కాలేజి కంటెసంస్థ [మద్రాసు విశ్వవిద్యాలయముతో జతపరచ డినట్టిది] మరియొకటిలేదు కావున యీ కాలేజిలో విద్యార్థులసంఖ్యను౫౦౦ వరకు పెంచుట చాల అవసరమని నిరూపించిరి. ఇక ఖాన్గీ ఉద్యమముల విషయములో ప్రస్తుతమున్న వాతావరణములో అది సఫలముకాదనియు, ప్రజలయొక్క హెచ్చుగనే సహకరించవలెనని నమ్మకము కలుగవలెననియు, ప్రజాపక్ష విద్యా మహాసభ మొక్క స్థాయిసంఘమువారు తృతీయమహాసభకు ఏర్పాటుచేయుటకు సమర్థులై యున్నారని చెప్పి చిరనియు, అందును విద్యావిధాన సంస్కరణము గూర్చి ప్రభుత్వమువారు ఆలోచించుచున్నపుడు ఆర్థిక యెంతో ముఖ్యముగ నుండవలసినదై యుండెననియు, కాని అందుకు అనుమతించలేదనియు చెప్పిరి. స్థాయిసంఘమువారు స్థానికులే అధ్యక్షులుగ యెన్నుకొనుటకు సంసిద్ధులైయుండిరి. కాని దరఖాస్తు పెట్టించుటకు వారు సమ్మతించజాలకపోయిరి. ఇదియెనను మారేమియును నిర్లక్ష్యభావముతో గాను. అందుకు కారణములు స్పష్టముగ తెల్పినచో ప్రజలకువిజ్ఞప్తి చేయుటవిషయమై, ఆనాచన బాగున్నదని మెహిదియార్ జంగు గారు చెప్పిరి. కాని సభకు అనుమతినిచ్చు విషయము పోలీసుశాఖా మంత్రి యిష్టము. కాబట్టి, అవిషయమున తానేమియు వాగ్దానము చేయజాలననిరి. కానీసభను సమావేశపరచువారు విద్యావిషయములను మాత్రమే చర్చింపగలరని నమ్మకము కలిగించినచో ప్రభుత్వమువారు ఆ సూచనను గూర్చి సానుభూతితో ఆలోచింపగలరనిరి. ప్రజల విద్యాభివృద్ధి విషయములో తమచేతనైనంతపని చేయగలరుగాక అని అరించుటకు ముందు ఖాన్గీ పాఠశాలలను గూర్చిన అభిప్రాయము మారవలసి యున్నదనియు, పాఠశాలలకు ప్రభుత్వసహాయము ఉదారముగ లభించునో ఆ పాఠశాలలందు విద్యా విధానముకూడ చాలబాగుండుననియు, ఉందు విద్యావిధానము బాగున్ననేగాని ప్రభుత్వమువారు ఆపాఠశాలకు సహాయము చేయజాలరని చెప్పుటకన్న యిదే మంచిపద్ధతియనియు గౌరవనీయులగు మంత్రివర్యునకు విన్నవించుకొనబడెను.

కాబట్టి యిందువలన యీ స్థాయిసంఘము సాధ్యమైనన్ని శాసనబద్ధ మార్గములచే ఉన్నతవిద్యాభివృద్ధికై చేయవలసిన యే ప్రయత్నమును గాని చేయక వదలలేదని స్పష్టమగును. ప్రస్తుత విద్యాశాఖా మంత్రివర్యుడు నూతన సంస్కరణమును ఆచరణలో పెట్టుటకుముందు ప్రజాభిప్రాయమును కనుగొనుట శ్రేష్ఠమనితలచువారు. కాబట్టి వీరహయాములో ప్రజాభిప్రాయమును విద్యా విషయములందు కేంద్రీకరించుట సులభము. కొద్దికాలములో ఒక మహాసభను సమావేశపరచినచో యిది యింకను యెక్కువ సులభమగును. అసభలో సదారులగు దాతలకు హైద్రాబాదు రాష్ట్రములో బాలబాలికల ఉన్నతవిద్యకై తగిన సంస్థలను స్థాపించి విద్యాభివృద్ధికి తోడ్పడవలసినదని విన్నపము గావించినచో మంచిఫలము కలుగవచ్చును. స్థాయి సంఘమువారు ప్రజలయెడ తమవిధిని మరవలేదు. కాని ప్రభుత్వమువారు అనుమతినిచ్చి, బలవంతమైన ప్రజాభిప్రాయము తోడుగానుండిననేగాని ఆమహాసభ పనిచేయ లేదు. కూడ, కుసుమము, గౌరవనీయుడగు మంత్రివర్యుడుయెంతో ఆదరభావము చూపినందుకు వారియెడ కృతజ్ఞులము. వీరు విద్యాశాఖా మంత్రిగా నుండు కాలమున విద్యా విషయములందు ప్రజలతో యెక్కువ సహకారము సలుపబడునని దృఢముగా నమ్ముచున్నాము.

మైసూరులో ఆంధ్రమంత్రి.

[illegible]-౧౧-౧౯౩౫ తేదీ "గోలకొండపత్రి[క]" [illegible] ఆంధ్రుడు మం[illegible] [illegible] ప్రస్తావతి మాధవరా[illegible] [illegible] మాత్రమే వ్రాయబడినది. [illegible] [illegible] మాధవరావుగారు మంత్రిత్వము [illegible] [illegible] ఆంధ్రుల [illegible] యెంచెదరని [illegible] వచ్చును.

సు. ప్రే. స్న

బెజవాడ వార్తలు

"ఆంధ్ర వార్త"

(స్వకీయవిలేఖరి) బెజవాడ నవంబరు ౫

ఈనెల ౧౦ తేదీ ఆదివారము రోజున వారి [illegible] శ్రీ [illegible] రావు పంతులుగారి సం[illegible]కత్వము క్రింద "ఆంధ్రవార్త" యను తెలుగు దినపత్రిక ప్రథమమూసరి సంచిక వెలువడినది. [illegible] ప్రెస్సులోగల కొన్ని అసౌకర్యముల చేత [illegible] ఒక వారము రోజుల [illegible] క్రమముగా పత్రిక రాగలదని తెలియుచున్నది. శ్రీ [illegible] రావు పంతులుగారు ప్రధాన సంపాదకులుగ పనిజేయుచున్నారు

బెజవాడ కాలేజి

బెజవాడలో ౧౯౩౬ సం|| జూలై నెలనుండి ఆర్ట్సుకాలేజీని స్థాపించుకొనుటకై అధికారము నిచ్చునట్లు ఆంధ్రవిశ్వవిద్యాలయాధికారికి [విశాఖపట్నం] కాలేజికమిటీవారు దరఖాస్తునంపిరి. మొన్న జరిగిన సమావేశములో వెయ్యినూటపదహార్లు [illegible] చొప్పున [illegible] చేయుటకై తీర్మానించియుండిరి,

---

"ఆంధ్రా హోమ్"

కలకత్తా

[illegible] కలకత్తాలో [illegible] ఆంధ్రాహోమ్ [illegible] ౧౯౩౫ [illegible] [illegible] కాలేజి [illegible] [illegible] ప్రత్యేక సౌకర్యము [illegible]. శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఆంధ్రపుత్రిక [illegible] [illegible] [illegible].

కలకత్తా ఆంధ్రసంఘమువారు దానిని నడుపుచున్నారు. ఈగృహము స్థాపించినది ఎందుకనగా దూరప్రాంతములనుండి విద్యాయు ఆంగ్లపేక్షకులకును, కుటుంబములేక ఒంటరిగానుండు స్థానికులకు తెలుగు వారికిని అంధ్రపద్ధతి సౌకర్యముల నేర్పరచుటకేయైయున్నది. ఆంధ్రదేశమునుండి వచ్చువారికి బంగాళీభాష తెలియక చిక్కులుపడకుండ ఆచటిగృహ నివాసులు సహాకారులగుదురు. అగృహములో నున్నచో స్వదేశములో నున్నట్లు యుండగలరు. గనుక కలకత్తాబోవు ఆంధ్రులందరును "ఆంధ్రాహోమ్" కేపోయి అసంస్థను వృద్ధిపొందించెదరుగాక! ఈగృహము వ్యాపారముకై ఏర్పడలేదు. కలకత్తాలోని [illegible]నున్న ఉద్యోగులు [illegible] [illegible] గానుందురు. బొంబాయి ఢిల్లీలోనూ యీమాదిరినే "ఆంధ్రాహోంలు" ఏర్పడినచో ఆచటి ఆంధ్రసంఘములు వృద్ధిపొందుటయేగాక ఆయా ప్రదేశములకుపోవు తెలుగువారు సౌఖ్యముల ననుభవించుటకు వీలగును.

ఈసందర్భములో పత్రికాధిపతుల సహాయము ముఖ్యముగ కావలసి యున్నది. దినపత్రికలవారు వారమున కొకసారియు, వారమాస

మహబూబ్ నగరములో ఆంధ్ర గ్రంథాలయము అత్యవసరము

సు. ప్రే. స్న

౧౯౩౫ సం|| సెప్టెంబరు నెల ప్రాంతములో నేమను, ఆలహాబాదు "లీడరు" పత్రికా ఉపసంపాదకులైన శేషగిరిరావుగారును హైదరాబాదు మహబూబునగరములో కలసి ఒక [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రాజధానినగరమైనను ఆ [illegible] [illegible] గ్రంథాలయము లేదు. అందుచేత నచట ఆంధ్రభాషా సభోధము తక్కువ. అయితే సమర్థులైన వ్యవహారులు ప్రముఖులు లేకపోలేదు. మండలరాజధానిలో ఆంధ్రగ్రంథాలయము లేకపోవుట బాగులేదు. మేముఅచటనున్నచేసి ప్రస్తుకభాండాగారము పెట్టించెదమనుకొంటిమి కాని [illegible] [illegible] అత్యంతరములవలన సాగలేదు. గనుక [illegible] సంఘమువారు మహబూబునగరములో [illegible] గ్రంథాలయస్థాపనకు బూనుకొందురుగాక.

పత్రికలవారు నెలకొకసారియు ఒకటిరెండు అంగుళస్థలమును "ఆంధ్రాహోం" [illegible] ఉచిత ప్రకటనను యిచ్చినచో [illegible] కలకత్తాలోని ఆంధ్రజన సంఘమునకు [illegible] వారగుదురు. కలకత్తా బొంబాయి ఢిల్లీ నగరములలో ఆంధ్రజన సంఘములను [illegible] సౌకర్యత ఆంధ్రులందరి యందును కలదు!

బెజవాడ ౯-౧౧-౧౯౩౫ } సుసర్ల శ్రీరామ నృసింహం (ప్రధానకార్యదర్శి) ఆంధ్రమహాసభ

అందమైన రబ్బరుముద్రలు అచ్చుపనులు

సకాలమున సరసమైన ధరలకు చేయబడును. నమూనాల పుస్తకము కోరినపంపబడును. పల్లెలవారు ఆర్డరుతో ౧ రూ అడ్వాన్సు పంపవలెను.

శ్రీమసాగర ముద్రాక్షరశాల, కాలిగూడ, హైద్రాబాద్ (దక్కన్).

ఘగీలాల్ నారాయణ్ జీ

అత్తరువ్యాపారము

పత్థర్ హాంజ్ హైద్రాబాదు

మాచద్ద [illegible] స్వదేశి అత్తరు తైలములు, అగరుబత్తీలు, [illegible], చాయసబ్బులు, జర్దా, మొదలగునవి అమ్మబడును.

కావలెను

హైద్రాబాదు జీవరక్షా ప్రచారక మండలికి మంచి సమర్థుడగు ఉపదేశ ప్రచారకుడు కావలెను. తెలుగు,ఉర్దు, హిందీ భాషలు తెలిసినవాడుగా నుండవలెను. దరఖాస్తు పెట్టుకొనుడు. లేదా క్రిందివారితో కలిసి మాట్లాడుడు. యోగ్యతనుబట్టి జీతము యివ్వబడును.

మేనేజరు

మొజం జాహీమార్కెట్టు

హైద్రాబాదు దక్కన్.

ఆంధ్రులకు
౨౦ లక్షల నిజాం
రాష్ట్రాంధ్రుల ఆశా
దీక మిక్కు మఖ్యస్థానము!
గోలకొండ [illegible]
[illegible]

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H. E. H. The Nizams Dominions

వర్తకులకు
నిజాంరాష్ట్రము ఎనిమిది
జిల్లాలలో అత్యు
[illegible]
[illegible]
పత్రికలో ప్రకటనము

Vol. 10.	Monday 18—11—1935	No. 52

కన్నడపత్రికలు

తెలుగు పత్రికలతో పోలిక

సురవరం ప్రతాపరెడ్డి ... [illegible] పంతులుగారు

ఆంధ్రదేశము రాజకీయముగ మూడురాజ్యములు (బ్రిటిషు, నైజాం, మైసూరు)లో విభాగింపబడినదికాని కర్ణాటకముపై మూటిలోనే కొంత బొంబాయి రాజధానిలో కూడ యున్నది. కన్నడదేశము మైసూరురాష్ట్రము పెద్ద భాగముగ 6 జిల్లాలలో నున్నది (ఇందు కోలారు, తుంకూరు జిల్లాలు తెలుగునాడు)లో చేరును. బొంబాయిలో నాల్గు జిల్లాలును, మదరాసులో దక్షిణకన్నడము, బళ్ళారి [అర్ధము] జిల్లాలును ఉన్నవి. మిగతభాగము నైజాంరాజ్యములో కొననగును. నాలుగు తెరవుల విడిపోయిన కర్ణాటకులు ఏకీకరణముకై 1915 సం॥లో యత్నము ప్రారంభించిరి. ఆంధ్రుల సమ్మేళనమువలె మాత్రుక «ఆంధ్రమహాసభ» యైనట్లు కన్నడులకు «కర్ణాటకసాహిత్య పరిషత్తు» అయియున్నది. వారికి సాహిత్యపరిషత్తు యనిన అత్యంతప్రేమ. పూర్వకాలమందు కన్నడులు ఆంధ్రుల కతిసన్నిహితులై యుండియుందురు. వారి ప్రాతలిపి తెలుగు లిపికన్న మారియున్నను, పూర్వపు «హళేకన్నడ» (పాతకన్నడము) లిపి తెలుగులిపియే! కన్నడ వాఙ్మయములో ఆంధ్రునిక గణనీయమైన స్థానము కలదని చరిత్ర తెలుపుచున్నది. మహాభారత గ్రంథకర్త ఆదిపంపకవి ఆంధ్రుడు. ఇంకను ఎందరో ఆంధ్రులు కన్నడ కవిత్వమందు ప్రాముఖ్యస్థాన మలంకరించిరట. ఇట్లు వ్రాయుట తెలుగువారికిని కన్నడులకును అన్యోన్యత [illegible] కలయున్నదని చూపుటకే.

కర్ణాటకములో పత్రికారచనయందు ఉపదేష్ట మార్గదర్శి కీ॥శే॥ వెంకటకృష్ణయ్యగారు. ఆయనను «మైసూరురాష్ట్ర పితామహుడు» అని పిలచెడివారు. అతడు సంపదభ్యుదయ [కన్నడ] «వెల్తు ఆఫ్ మైసూరు» [ఆంగ్లము] పత్రికలను అతిసమర్థతతో నడిపించెను. వెంకటకృష్ణయ్య ఆంధ్రుడైననూ కర్ణాటకునివలెనె కన్నడభాషను పోషించియుండెను. కర్ణాటక భాషలో ఆయన మహాప్రబోధము కలిగించెను. మైసూరు సీమలో కృష్ణ [illegible] దండకుడైన ప్రజానాయకుడై కీర్తిగాంచెను. బ్రిటిషు కర్ణాటకమునకు ధార్వాడనగరమును, మైసూరు కర్ణాటకమునకు బెంగుళూరును కన్నడోద్యమ కేంద్రస్థానములుగనున్నవి. ప్రస్తుతము బెంగుళూరులో అయిదు కన్నడ దినపత్రికలున్నవి. అందు «విశ్వకర్ణాటక»ను టి. తాతాచారిశర్మ, «నవజీవన»ను ఆళ్వార్ నారాయణరావు «వీరకేసరి»కి సీతారామశాస్త్రిగార్లు పత్రికాధిపతులుగా నున్నారు. వీరుముగ్గురును ఆంధ్రులు. «సాయువాదు»ను తమిళుడు అధిపతి (పి. ఆర్. రామయ్యగారు) మరొక దినపత్రికను కన్నడుడే నడిపించుచున్నాడు. బెంగుళూరు కన్నడ దినపత్రికలు ఏను చాల పోటీపైన నడచుచున్నవి. హుబ్బళ్ళిగ్రామములోని «సంయుక్త కర్ణాటక» దినపత్రిక చాల ప్రాముఖ్యమైనది. దానిని రంగరావు దివాకరుగారు నడిపించుచున్నారు. దివాకరును మిక్కిలి సమర్థుడైన నాయకుడు. బెళగాములో కర్ణాటక—మహారాష్ట్ర వివాదములు తీవ్రముగ చెలరేగెను, అందుకని కన్నడులు తమపక్షములకొరకు «సంయుక్త కర్ణాటక»ను ప్రత్యేకశ్రద్ధతో పోషించుచున్నారు. ఇదిగాక వారపత్రికలు విశేషముగ యున్నవి. «కాంగ్రెసు» «సంగీరవ» «నవయుగ» «కర్ణాటక వైభవ» «కర్ణాటక» «నవకర్ణాటక» మున్నగుపత్రిక లెన్నియో కలవు. కర్ణాటకములో పత్రికారచన ప్రచారముకూడ విశేషముగ నేయున్నది.

కన్నడులకు తమ పత్రికలపై మమకారము హెచ్చు. కారణమేమనగా వారలకు రాష్ట్రీయాభిమానము హెచ్చు. నాలుగురాష్ట్రములలో చెల్లాచెదరైనను నా కటీక్షతో ఏకీకరణప్రయత్నములు [illegible] చున్నారు. వీరల [illegible] సుపత్రికలు వెనుకబడునని నిస్సంశయముగ చెప్పవలెను. ఆంధ్రావనికి ఆంధ్రపత్రికా [illegible] చేసి మేలొనరించినది «ఆంధ్రపత్రిక» [illegible]. ప్రతి తెలుగువాడును «నేనాంధ్రుడను» అని గర్వించు వ్యక్తిత్వము సంపాదింపగలిగినది ఆయుత్తమపత్రికవలననే. పూర్వము «కృష్ణాపత్రిక» కూడ ప్రత్యేకముగ ఆంధ్రోద్యమప్రచారము చేసియుండెను కాని యిప్పుడు అధోగతిపాలైపోయినది. [illegible] పంతులుగారు



శ్రీయుత ధర్మవీర వామనానాయక్ గారు
క్రొత్తగా శాసనసభా సభ్యులైరి.

పత్రికాధిపతులు కన్నడ రాష్ట్రోద్యమమును బహు యుద్రేక ధోరణితో సమర్థించుచున్నారు. ఇచట విశేషమేమియన మైసూరురాజ్యములోని కన్నడ పత్రికలుకూడ కర్ణాటక రాష్ట్ర సంపాదనమునుగురించి బ్రిటిషు ప్రాంతీయ పత్రికలవలెనే వ్రాయుచుండును. అనగా బళ్ళారిలోని ఆంధ్ర—కర్ణాటక వివాదములనుగురించి బెళగాం మదిపత్రిక ఎట్లువిమర్శించునో అట్లే బెంగుళూరుపత్రికలు, మంగళూరుపత్రికలు, మదరాసుకన్నడపత్రికలు—అన్నియు ఒకేధోరణితో ఒకేతీవ్రతతో వితర్కించుచుండును కన్నడపత్రికలతో పోల్చినచో రాష్ట్రోద్యమములో తెలుగుబిణి అద్వితీయమైనది. వారిరచనలు బహు గంభీరమై సుద్రము కదము ద్రొక్కునట్లుండును. కాని పంతులుగారిపత్రిక ఆంధ్ర ప్రబోధమును మాటునుగురించి ఆంధ్రప్రజలలో ఆక్షేపణలు చేయుచున్నవి. ఆంధ్ర హృదయముల నాకర్షించుచు ఇటీవి «కృష్ణాపత్రిక» ఆంధ్రరాష్ట్రోద్యమమును ప్రబోధించుగాక! «గోలకొండ» పత్రిక ఆంధ్రులప్రత్యేక ప్రశంసకు పాత్రమై యున్నది విశేషప్రజాప్రబోధము లేని ప్రాంతములో అతిసున్నితమైన వాతావరణమందు బహుసమర్థతతోను చాతుర్యముతోను రచియింపబడుచున్నది. నాయభిప్రాయములో «గోలకొండ», ఎంతత్వరలో దినపత్రికగా మారిన అంతశీఘ్రముగ నిజాంరాష్ట్రములోని ౩౦ లక్షల తెలుగువారియందు విజ్ఞానము వర్ధిల్లగలదు.

అనంతపురమునుండి వెలువడు «సాధన» పత్రిక బహు సమర్థతతో నిర్వహింపబడుచున్నది. కాని యీపత్రిక ఆంధ్రోద్యమ [illegible] విషయమై ప్రత్యేకశ్రద్ధ వహింపవలసి యున్నది. «ప్రజామిత్ర» «ప్రజాబంధు» (మదరాసు) పత్రికలు మంచిసాహసముతో తీవ్రముగ వ్రాయుచుండును. ఈరెండుపత్రికలు ఆంధ్ర వ్యక్తిత్వమునకై సదా పాటుపడుచుండును. ప్రాచీనాంధ్ర ప్రతిభాసంపాదనయే యీపత్రికల ఆశయము. సింహపురి (నెల్లూరు)లో బయలుదేరిన «సుబోధిని» «స్వతంత్రత» పత్రికల రచనావిధానము గంభీరముగనే యున్నదికాని యివియును ఆంధ్రోద్యమ విషయములో అశ్రద్ధగానున్నవి. «సత్యవాణి» (అనకాపల్లి) «భారతి» (బరంపురం) పత్రికలు ఆంధ్రోత్కళుల సమస్యవిషయమై పట్టుదలతో పోరాడుచున్నవి. «త్రిలింగ» [మదరాసు] «పాంచజన్యము» [బెజవాడ] పత్రికలు సనాతనధర్మముకొరకై కృషి చేయుచున్నవి. «జమీను రైతు» [నెల్లూరు] «వితాఖపత్రిక» [వైజాగు] «దేశసేవ» (బెజవాడ) పత్రికలు యథాశక్తిని దేశసేవ చేయుచున్నవి.

కన్నడ దినపత్రికలు సాధారణముగ అన్నియు చాల చవుకధరలోనున్నవి. ప్రతి ఒక్కంటికి అర్ధణాలేక నెలచందా రూపాయిచొప్పున యున్నవి. మనకుత్వరలో రానున్న «ఆంధ్రవాణి» (బెజవాడ) «ఆంధ్రప్రజ» (మదరాసు) తెలుగు దినపత్రికా పద్ధతి నేయుండగలవు. «ఆంధ్రపత్రిక» విలువయైనదైననూ (చందాలో) అవిలువకుతగిన విషయము యిచ్చుచునే యున్నది. ఆంధ్రావనివంటి విశాలభూమికి విలువగల «ఆంధ్రపత్రిక» సర్వవిధముల యావశ్యకమైయున్నది. నూతనముగ రాబోవు రెండుదినపత్రికలు ప్రత్యక్ష రూపము దాల్చిన నాడు ఆంధ్రులపత్రికా రచనావిధానములో విశేషమగు మార్పుకలుగగలదు. కన్నడములో ద్వియివారపత్రికలు తక్కువ ఆంధ్రములో «గోలకొండపత్రిక» ద్వయవార పత్రికగా ప్రారంభించి తెలుగుదేశమునకూ మార్గదర్శిని యైనది. «గోలకొండ»ను సమర్థించుచు «సమదర్శిని» «ప్రజాబంధు» పత్రికలువెలసినవి. కన్నడవారపత్రికలు పత్రికాప్రపంచమున గణనీయమైన స్థానమునలంకరించుచున్నవి. అన్నివారపత్రికలు కర్ణాటక రాష్ట్రాభ్యుదయమును ప్రతిసంచికలోను చర్చించుచుండును. మరియు చక్కటి సైజులో ఎక్కువపుటలతో వివిధవిషయములను చర్చించుచుండును. కన్నడవారపత్రికలతో పోల్చినచో కొన్ని తెలుగువారపత్రికలు చాలవెనుకబడునని చెప్పకతప్పదు, తెలుగువారపత్రికలలో విశేషమగుమార్పు అవసరమని నాయభిప్రాయము, అందుకనియే ఆంధ్రపత్రికానిర్వాహకులు యితరరాష్ట్రీయ పత్రికా రచనావిధానమును సమగ్రముగ తెలిసికొనుట యత్యవసరము. సంపాదకులు రచనాసాంప్రదాయములను చదువుటయు వేరువేరురాష్ట్రములకు పోయి అచటిపద్ధతులను గ్రహించుటయు ముఖ్యముగ చేయవలయును మెత్తమమీద ఆంధ్రావని పత్రికలందు నేడున్నకొరతలను ప్రవేశపెట్టుటనుగురించు పత్రికాధిపతులు యోచింతురుగాక!

—

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy